జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
సంపుటి: 58 సంచిక: 29
స్థాపితం: 1930
17-7-1987
శుక్రవారం
12 పేజీలు రూపాయి

ప్రతిపక్షాలకు భంగపాటు తప్పలేదు!



విజయుడైన ఆర్. వి.

ఎనిమిదవ రాష్ట్రపతిగా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. వెంకట్రామన్ జయ పతాకనెగురవేశారు; ప్రతిపక్షాల అభ్యర్థి జస్టిస్ శ్రీ వి. ఆర్. కృష్ణయ్యర్ తగా కాలాకీతలపంచని పరిస్థితి ఏర్పడి నప్పటికప్పు! కుప్పలో విత్తులు లేక పోయినాకూతలారాప్తులంపక్కుపెట్టన్నట్లు గానేవుంటుంది ప్రతిసారి ప్రతిపక్షాలనాటి కోవడంలో ఆశ్చర్యంలేదు. పైగా వి. ఆర్. కృష్ణయ్యర్ అంటే న్యాయమూర్తిగా ప్రఖ్యాతిచెందినవారు; వ్యక్తిగా పేరున్నవారు తను ఓట్లుపొందనే గాకుండా, తను అభ్యర్థి అని కృష్ణయ్యర్ పేరును

—కొరవ 12 వ పేజీలో

రాష్ట్రపతి ఎట్లావుండాలి?

జయంపాలయ్యారు. ఫలితం అనూహితం కాదు; కాని ఆయన మాటలనుబట్టి, ఆంధ్ర ముఖ్యమంత్రి అక్కట్రపోధపు సిద్ధాంతాన్నిబట్టి కృష్ణయ్యర్‌కు గెలుస్తామేమోననే ఆశ హృదయాంతరాలాల్లో ఎక్కడో ఏమూలో కొటకలాడినట్లు కనపడుతుంది.

రాష్ట్రపతి ఎన్నికంటే ఎప్పుడూ ప్రతిపక్షాల ఉరుములు మెరుపుల ఆర్భాటం లేకుండాజరిగింది లేదు. ఇందిరాగాంధీ అగం అమాయకుడైతే కాంగ్రెస్ ప్రత్యర్థి గెలుస్తాడేమోనని పిస్తుంది; ఓట్లు లెక్కించిన తర్వాత వారిది ఉత్త అగమేనని రుజువవుతుంది.

అటువంటిది ఈసారి ఆంధ్రప్రదేశ్ వంటి కొన్ని పెద్ద రాష్ట్రాలలో కాంగ్రెసేతర పార్టీలు అధికారంలో వుండి, వారి అభ్యర్థికి 'ఓటు బ్యాంకు' లైనప్పుడు ప్రతిపక్షాల తమబలాన్నిగూర్చి, తమకున్న అవకాశాలనుగూర్చి అతిశయోక్తిగా చెప్ప



ఓడిన వి. ఆర్.

బాబు భవిష్యత్తుకు గ్రహణం పట్టిందా?

ఉరుములేని పిడుగుపాటువలె ఎన్టీఆర్ చేసిన మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర రాజకీయాలలో పెద్ద తుఫాను రేపింది. మంత్రివర్గంలో మార్పులను ముఖ్యమంత్రి చాలా గోప్యంగా వుంచారు. పత్రికలు, పరిశీలకులేకాదు, పార్టీలోని అంతరంగికులుకూడా పార చాక్యకుండా జాగ్రత్త

మా హైదరాబాదు
ప్రత్యేక విలేఖరి

పడి, ఒక్కటుండి మంత్రిమండలిని మార్చివేశారనుకున.


ఈ మార్పులు రాష్ట్ర రాజకీయాలను రెండు విధాలుగా ప్రభావితం చేశాయి. కొందరిని మంత్రులుగా చేసి ప్రతిపక్షాలకు మంచి విమర్శనాస్త్రం అందిస్తే; పార్టీలో భవిష్యత్ నాయకత్వం ఎవరిదన్న అంశంపై ఆసక్తి దాయకమైన చర్చకు అవకాశం కల్పించాయి.

కోడెల శివప్రసాద్, దాంయం శివాజీలను మంత్రివర్గంలోకి తీసుకోవడంలో ఎన్టీఆర్ ఉద్దేశ్యమేమిటో ఎవరికీ అంతు పట్టడంలేదు. వీరిద్దరూ వారివారి జిల్లాలలో చెప్పుకోదగిన పలుకుబడి కల్గిన వారుకాదు. గాలిలో గెల్చిన బొమ్మలుగా తప్ప వ్యక్తిగతమైన గుర్తింపు కాటు ప్రజలలో, అటు పార్టీలో రాలేదు. పరిపాలనా పరమైన నిపుణతకూడాలేదు.

పైపెచ్చు శివప్రసాద్ అత్యంత సున్నితమైన వివాదంలో చిక్కుకుని వున్నారు. చేలవరం గ్రామంలో ఒక కులంవారిపై దాడిచేసి, ఇళ్లు తగులబెట్టి నానాబీభత్సం సృష్టించిన సంఘటనలో ఆయన ప్రధాన నిందితుడు.

అటువంటి వివాదాస్పద వ్యక్తిని మంత్రిచేయడంవల్ల పార్టీకి పెద్ద కళంకం ఏర్పడింది. దానితోపాటుగా ఒక ప్రధాన ఈ నాని కి ఈ నియామకం అనుమానాలు, అసంతృప్తి కల్గిస్తూంది తమను హింసించినందుకే ఈ పదవి ఇచ్చారన్న ధోరణిలో సైతం విమర్శలు తలెత్తుతున్నాయి. ప్రతిపక్షాలుకూడా దీన్ని మంచి అవకాశంగా తీసుకుని ఆసెంబ్లీ

—కొరవ 7వ పేజీలో



పినాకిని తీరం

విసుగులేని మంత్రి

జిల్లాకు సంబంధించి తెలుగుదేశంలో మంత్రి పల్లకరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఏకాకి అని పార్టీలో ఎన్నికల సమయంలో ప్రాధాన్యం అన్న ప్రశ్న ఉన్నారు. పార్టీ పగ్గాలు ఉన్నాయి; ప్రశ్నలో నిలిచి అసంతృప్తులు మాత్రమే అంటే ద్యాంకి పై స్థాయి అర్హత ఎన్నిక జరిగేటప్పటికి వారు పగ్గాలని ఏకాకిత్వం పోయిందన్న మాట. అప్పుడు శ్రీనివాసులురెడ్డి ఏకాకి కాదు; బహుకాకి!

మంత్రిగాకూడా ఆయన ఏకాకే అయ్యారు! అంటే మన జిల్లాలో అరుమంది తెలుగుదేశం శాసన సభ్యులుంటే ఆయనొక్కరే మంత్రి; ఇదిహేను మంది కొత్తగా మంత్రులుగా తీసుకోబడితే అందులో కొత్తగా మనవారు ఒక్కరుకూడా లేక పోవడం తెలుగుదేశంవారి వంగమోగాని, నామమాత్రం అలాంగంగానే ఉంది. మాస్కు లోరి లేకుంటే మజా ఏముంటుంది చెప్పండి! - చప్పగా, చప్పగా, ఉంటుంది! మంత్రివర్గంలో కూడా జిల్లాకంతా ఒక్కరే కాబట్టి ఏకాకి క్రిందనే లెక్కగదా; కానీ ఎదురులేని కాకి!

మూడుసార్లు కోవూరు ఎం.ఎల్.ఏ. చనువుగా వర్గాల, అర్హతా ర్హతల సంగతి నాకు తెలీనదు. కాని గూడూరు శాసనసభ్యుడు ఒకనాటి అసమానమైన కావచ్చుగాక, న్యాయశాస్త్ర పట్టభద్రుడు, హరిజనుడు; ఒక డిప్యూటీ మంత్రిత్వానికైనా అర్హుడు కాదా? పి.కటిగిరి ఎన్నారాజా ఒప్పేసినట్లు కోనేరు; వాటిని ప్రాసిబోవడం, రికార్డు చేయించుకోవడం, విని ఆనందించడంలో సంతృప్తి చెందుతుంటాడేమో! కాపోయినా అంతపెద్ద ఎస్టేటుకు పరిపాలించిన జమీందారీవారికి తెలిసివుండి చిన్న చిన్న పదవులు అడిగడం నామోషీగా వుంటుందనుకున్నా అనుకోవచ్చు! నిన్నటివరకు లాటరీ దుంఫింపిన వనంత నాగేశ్వరరావు చేతికి నాగేలు పట్టించకపోతే వ్యవసాయ శాఖ పట్టభద్రుడు, కావుదనం కలిగిన మన సర్వేపల్లి ఎం.ఎల్.ఏ. రామకృష్ణారెడ్డికి ఇచ్చివుండకూడదా? మరలా ఎన్నికల్లో మునిసిపల్ ఎన్నికల్లో నిసరకు సాహైటీ ఎవి కలలోకూడా తమకు ఘోరమైన అన్యాయం జరిగినా తాను విశ్వసపాత్రంగా వుండడమేగాక, తనవారిని కూడా పార్టీకి విశ్వసపాత్రులను చేసిన ఆకెం రామనారాయణరెడ్డిని ఇటువంటి అవకాశ మొచ్చినప్పుడుకూడా అనాదరించడం భావ్యమా అనే అభిప్రాయం లేకపోలేరు.

పుణుపుపోక వ్యాకరణమేగాని మంత్రా

—తరువ 8వ పేజీలో

BLUE MOON



'బ్లూ మూన్' బార్ అండ్ రెస్టారెంట్

హోటల్ సుందర్ లో

ఆర్. టి. సి. బస్టాండు ప్రక్కన - నెల్లూరు

ప్రథమ వార్షికోత్సవం సందర్భాన 17-7-87

"బ్లూ మూన్ నైట్" జరుగును

★ సిసి ఆర్కెస్ట్రావారి మ్యూజిక్

★ పావాలేస్ డిస్టిలరీస్ వారిచే ప్రతి ఒక్కరికీ బీర్ గ్లాస్ లేక ఒక పెగ్ మెంటో బహుమతి.

★ సాధారణ రేట్లతో నమ్మకమైన మధువు మరియు రుచి, శుచి కల్గిన అన్ని డిషెస్.

గడచిన సంవత్సరం మాకు అన్నివిధాలా సహాయ సహకారం అందించిన అధికారులు, శ్రేయోభిలాషులు, ఖాతాదారులకు ఇవే

మా కుసుమాంజలులు



14-7-37 లో మద్రాసులో అధికారస్వీకారం చేసిన మొదటి కాంగ్రెస్ మంత్రివర్గం.

కూర్చున్నవారు- ప్రధాని (ముఖ్యమంత్రి) సి. రాజగోపాలాచారి, గవర్నరు లార్డ్ ఎర్స్కిన్, రెవిన్యూ మంత్రి టంగుటూరు ప్రకాశం. నిల్చున్నవారు ఎడమనుండి కుడికి వరుసగా: స్థానిక పరిపాలనామంత్రి బెజవాడ గోపాలరెడ్డి; పరిశ్రమలు, కార్మికమంత్రి వి. వి. గిరి; పబ్లిక్ ఇన్ఫర్మేషన్ మంత్రి ఎస్. రామనాథన్; పి. డబ్ల్యు. డి. మంత్రి మౌలానా యాకూబ్ హుస్సేన్; విద్య, న్యాయశాఖా మంత్రి డా. పి. సుబ్బరాయన్; కోర్టులు, జైళ్ళ మంత్రి కె. రామునిమేనన్; ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్; వ్యవసాయ, గ్రామాభివృద్ధి శాఖల మంత్రి వి. ఐ. మునుస్వామిపిళ్ళై.

మంత్రిత్వ అర్ధ శతాబ్ది వుత్సవాన్ని జరుపుకోగలిగిన అదృష్టశాలి గోపాలరెడ్డి!

1937 జులై 14 తేదీన మన దేశ చరిత్రలో ఒక నూతనాధ్యాయ ప్రారంభమైంది; ఆరోజు కొన్ని రాష్ట్రాలలో తొట్టతొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. మన రాష్ట్రంలో, అంటే ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో, ఆరోజు పదిమంది మంత్రులు, మరో పదిమంది పార్లమెంటరీ సెక్రెటరీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార స్వీకారం చేసింది.

రాజగోపాలాచారి ప్రధాన మంత్రి; ముఖ్యమంత్రిని ఆనాడు ప్రధాన మంత్రి అనేవారు. మరో తొమ్మిదిమంది మంత్రులు- టంగుటూరు ప్రకాశంపంతులు, బెజవాడ గోపాలరెడ్డి, వి. వి. గిరి, ఎస్. రామనాథన్, మౌలానా యాకూబ్ హుస్సేన్, డాక్టర్ పి. సుబ్బరాయన్, కె. రామునిమేనన్, డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్, వి. ఐ. మునుస్వామిపిళ్ళై; ఈ తొమ్మిదిమంది మంత్రులు; శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు, బెన్నెట్ విశ్వనాథం, ఎ. బి. షెట్టి, పర్కి, కె. ఆర్. కరంత్, ఎ. ఎస్. వరదాచారి, మాగంటి బాపినీడు, బి. ఎస్. మూర్తి, ఎ. మహ్మ్యూద్ సాహెబ్, ఎం. భక్తవత్సలం- ఈ పదిమంది పార్లమెంటరీ సెక్రటరీలు; వీరుగాక శాసనసభ స్పీకరు శ్రీ బులుసు సాంబమూర్తి, డిప్యూటీస్పీకరు శ్రీమతి అనంతు రుక్మిణి లక్ష్మీపతి. మంత్రులు, పార్లమెంటరీ సెక్రెటరీలు స్పీకరు, డిప్యూటీ స్పీకరు, అందరూ కలిసి మొత్తం 22 మంది. అప్పుడు గవర్నరు లార్డ్ ఎర్స్కిన్.

ఈ మొదటి మంత్రి వర్గంలోని ఇద్దరికి మహాగయోగం పట్టింది; వారు దేశాధినేతలే అయ్యారు. వీరిలో రాజాజీ గవర్నర్ జనరలు కాగా; వి. వి. గిరి రాష్ట్రపతి అయ్యారు. రాజాజీ గవర్నరు జనరల్ కాకముందు కేంద్రమంత్రిగా పనిచేయగా, గిరి కేంద్ర మంత్రిత్వం తర్వాత రాష్ట్రపతి అయ్యారు. బెజవాడ గోపాలరెడ్డిగారు ఆంధ్ర ముఖ్యమంత్రికాగా, 1937 లో ఆయనకు పార్లమెంటరీ సెక్రటరీగా వుండిన ఎం. భక్తవత్సలం తమిళనాడు ముఖ్యమంత్రి అయ్యారు. ఆనాడు పార్లమెంటరీ సెక్రటరీగావుండిన బి. ఎస్. మూర్తి కేంద్రంలో డిప్యూటీ మంత్రి అయ్యారు.



ఈనాటి గోపాలరెడ్డి

1937 మద్రాసు మంత్రివర్గంలో వుండిన మంత్రులు, పార్లమెంటరీ సెక్రెటరీలు, స్పీకరు, డిప్యూటీ స్పీకరు.... ఈ ఇరవై ఇద్దరిలో ఈనాడు సజీవులుగా వున్న అదృష్టం, మంత్రిత్వ స్వర్ణోత్సవం జరుపుకోగలిగిన భాగ్యం ఒక్క శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికే లభించడం విశేషం. దేశంలోకంతాకూడా యాభైఏళ్ళక్రితం కాంగ్రెస్ తొలి మంత్రివర్గాలలో మంత్రిత్వాలు నిర్వహించిన పెద్దలలో ఈనాడు బ్రతికివున్నవారు నలుగురే నలుగురు- మొరార్జీదేశాయ్, శ్రీమతి విజయలక్ష్మీపండిట్, నిత్యానందకానుంగో, బెజవాడ గోపాలరెడ్డి. మొరార్జీ దేశాయ్ ఆనాడు బొంబాయిలో బి. జి. ఖేర్ మంత్రివర్గంలోను; శ్రీమతి విజయలక్ష్మీపండిట్ ఉత్తరప్రదేశలో గోవిందవల్లభపంత్ మంత్రివర్గంలోను; నిత్యానందకానుంగో ఒరిస్సాలో విశ్వనాథదాస్ మంత్రివర్గంలోను సభ్యులు. గోపాలరెడ్డిగారు వలె, మద్రాసులో రాజాజీ మంత్రివర్గంలో సభ్యులైన వారెవరూ లేరన్న విషయం అందరికీ జ్ఞాపకం వుంటుంది.

> 1937 కాంగ్రెస్ మంత్రులలో ఈనాడు సజీవులు నలుగురే నల్గురు-
> మొరార్జీదేశాయ్
> విజయలక్ష్మీపండిట్
> నిత్యానందకనుంగో
> గోపాలరెడ్డి

1937జూన్14తేది గోపాలరెడ్డిగారు మంత్రి అయ్యే సమయానికి ముప్పయ్యేళ్ళ వయసుకూడా రాలేదు; మంత్రిగా వున్నప్పుడే ఆయనకు వివాహమైంది. గోపాలరెడ్డిగారి జీవిత భారతంలో ముఖ్యమైన మూడు పర్వాలు- పదుర పర్వం- 1930 నుండి 1943 వరకు ఆరుసార్లు జైలుకుపోయి, నాలుగేళ్ళ శిక్ష అనుభవించారు; ఉద్యోగ పర్వం-

—తరువ 8వ పేజీలో

జమీన్‌రైతు

మంత్రుల్లో రౌడీలు!

"నువ్విపోదురుగాక నాకేటిసిగ్గు, నా ఇచ్చయేగాక నాకేటి వెరపు" అన్న ధోరణిలో వుంది ఎన్టీఆర్ ధోరణి: రాష్ట్ర మంత్రి వర్గంలో ఆయన ఇటీవల చేసిన మార్పులు, చేర్పులు తెలుగుదేశం రాజకీయ ప్రమాణాల దిగజారుడు ధోరణికి అద్దంపడుతున్నాయి.

మంత్రివర్గంలో మార్పులు ముఖ్యమంత్రి ఇష్టం: దాన్ని ప్రశ్నించే అధికారం ప్రతిపక్షాలకులేదు: కానీ ప్రజాకంటకులకు పెత్తనం కట్టబెట్టడానికి ఈ అధికారాన్ని వాడితే, నిలదీసి అరగ వలసిన ధర్మం ప్రజలది!

రాష్ట్ర మంత్రివర్గం నుంచి ఎన్టీఆర్ 9 మందిని ఊడబెరికారు: కొత్తగా 16 మందిని మంత్రిత్వపదవులకి ఎక్కించారు. తన పార్టీతో తనకు తిరుగులేదని, తానేమిచేసినా చెల్లుతుందని నిరూపించడానికే ఈ మంత్రివర్గ విస్తరణ.

తన పార్టీలో తన అధికారాన్ని సుస్థిరం చేసుకోవడానికి ఏతంటాపడినా మనకు సంబంధంలేదు: కానీ ఆ పాకులో వేరస్తులుగా ముద్రపడినవారికి పాలకులుగా ప్రమోషన్ ఇవ్వడం దారుణమైన నేరం!

హోం మంత్రి డాక్టర్ కోడెల శివప్రసాద్ తనమాటకు ఎదురుచెప్పాడని ఒక ఐ. పి. ఎస్, అధికారినే కొట్టిన దుందుడుకు వ్యక్తి. గుంటూరుజిల్లా దేచవరం గ్రామంలో కాంగ్రెస్ అభిమానులను హింసించి, 40 ఇళ్లు తగులబెట్టిన దేశం దౌర్జన్యకాండకు నాయకత్వం వహించిందీ ఇతనే! ఈ గూండాగిరిపై విచారణ జరుగుతున్నదికూడా! అటువంటి 'రౌడీ'ని హోంమంత్రిని చేయడమంటే, ప్రజలను హింసించడానికి లైసెన్స్ ఇచ్చినట్లే భావించవలసి వుంటుంది.

బాంబుల శివారెడ్డి విషయంలోనూ ముఖ్యమంత్రి నిర్ణయం దురహంకారపూరితం! కడప లో ఆయన కిరాతకాలుపెట్టినా, హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బాంబులు విసురుతున్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వమే ఆయన్ను పట్టుకుని, క్రిమినల్ కేసు పెట్టింది, తానిద్దారును చితకదన్నిన జె. ఆర్. పుష్పరాజ్‌నూ మంత్రివర్గంలో సత్కరించారు.

రాజకీయాలలో ఉన్నతప్రమాణాలు కాపాడుతానని, ప్రజాజీవితంలో ఉదాత్త ఆశయసాధనకు పాటుపడతానని బాసచేసి ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చాడు. అవినీతిపరులను, సంఘ విద్రోహులను చేరదీస్తున్నారన్న నింద కాంగ్రెస్‌పార్టీపైవేసి, ప్రజలను వంచించి ఆయన ఓట్లు రాబట్టుకున్నాడు. ఇప్పుడు అదే ఎన్టీఆర్, కాంగ్రెస్‌పార్టీ కలలోపైతం తలపెట్టవంతలి జరిగెగింపుధోరణిలో వ్యవహరిస్తున్నాడంటే, ఆయనలో దురహంకారం, నియంతృత్వపోకడలు ఎంత వికృతరూపం ధరిస్తున్నాయో ఆలోచించుకోవచ్చు.

స్వాతంత్ర్యం పూర్వం, తన లేఖలోని తాటిచెట్లను కల్లుగీతకు విక్రయించారనే ఆరోపణపై మద్రాసు ప్రభుత్వంలో ఒక మంత్రికి ఉద్వాసన చెప్పారు. అంతటి మహోన్నత ఆదర్శంతో ఒకప్పటి ప్రభుత్వాలు, నాయకులు నడవాలని మనంకోరుకోనప్పటికీ, చేరస్థులు, గూండాలతో ప్రభుత్వాలను నడపడానికి ప్రయత్నిస్తుంటే నిరోధించకుండా వుండడం ఆత్మహత్యాసదృశమే అవుతుంది.

కమ్మప్రసాద్ పెత్తనంలో హోంశాఖ ఎట్లా తయారౌతుందో తలచుకుంటే గుండె వేగారెత్తిపోతుంది. బజారుపడి గూండాగిరి చేసే మనస్తత్వం కల్గిన ఉన్మాదికారులనుకూడా గౌరవించలేని కుసంస్కార పూరితుల చేతిలో రాష్ట్ర ప్రజల మానప్రాణాలకు రక్షణవుంటుందా అన్న సంశయం కల్గుతూంది.

రాష్ట్రపభుత్వాన్ని, రాజకీయ ప్రమాదాలను ఇంత దివాలాకోరుతనంగా తయారుచేస్తున్న ఎన్టీఆర్‌ను అధికారంనించడం ప్రజలందరి కర్తవ్యం, తియ్యటి మాటలతో ప్రజలను మాయచేసి, ప్రజాజీవితాన్నే కలుషితంచేస్తున్న ఇటువంటి వ్యక్తులను, ధోరణులను ప్రతిఘటించకుంటే, ప్రజాబాహుళ్యంద్వారా ప్రభుత్వాల మెడలు వంచవుంటే రాష్ట్ర భవిష్యత్తు అగాధంలోనికి దూసుకుపోతుంది: అరాచకం తాండవిస్తుంది.

ఏమి వైపరీత్యము

16.7.1987

ముద్రాము రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు సమావేశం 12 తేదీ ముద్రాములో కాంగ్రెస్ భవనమున జరిగెను. శ్రీయుత బుజబుజ నెల్లూరుమూర్తిగారు అసెంబ్లీ అధ్యక్ష వహించిరి. శ్రీమతి ఆరవటి రుక్మిణమ్మ గారిని ఉపాధ్యక్ష వహించిన ఆహ్వానించుటకు నిశ్చయించిరి.

రెడ్డినాయుడుగారి
మంత్రిపద రాజీనామా

మురకానుగవర్నమెంటు 14 తేదీ ఉదయం 8 గంటలకు ఉపకమంత్రి ఎమునుండి ముద్రాము కరుణాకరి, కాబ్బినెట్ మంత్రిపద్ధ వహించిన పరి వి. రెడ్డినాయుడుగారు రాజీనామాను గవర్నరుగారికి సమర్పించుటకు 10.30 గంటలకు అందజేసిరి.

రాజాజీ గవర్నరును సందర్శించుట

గవర్నరుగారు వీరి రాజీనామాను అంగీకరించి, కాంగ్రెసు నాయకుడగు సి. రాజగోపాలాచారిగారికి మంత్రివర్గ నియామకమువకై ఆహ్వానము పంపిరి. రాజగోపాలాచారిగారు 12 గంటల మీదట మళ్లీపుష్పమాలికమును ఛద్దపరిచిరి. పర్యటనగా పన్నుము రంగించి త్రిపర్ణ జాతీయపతాకము ఎగురుచున్న మోటారులో వెళ్లి గవర్నరుగారిని దర్శించి తన మంత్రివర్గము పేర్లిచ్చిరి. 1.30 గంటలకు ప్రమాణస్వీకారమునకు రాజాజీ వచ్చి చెప్పిరి: సాయంత్రము 6 గంటలకు మరల తన మంత్రులతో మాట్లాడుటకు భవనమునకు వెళ్ళి రాజభక్తి ప్రమాణము స్వీకరించిరి

సత్యుల రాజభక్తి
ప్రమాణము

14 తేదీ సత్యుల రాజభక్తి ప్రమాణము వేడుకలలో సమ్మర్పించిన పుంతి పూర్వపు సెనేటు భవనంలో జరిగింది. అసెంబ్లీ వద్దుకు 315

50 ఏళ్ల క్రితం ఈవారం

మంది లో 200 మంది పన్ని ది. 159 మంది కాంగ్రెసు సభ్యులందరు ఖద్దరు టోపీలు ధరించి వచ్చిరి. కొందరు తమ ఖద్దరు టోపీలకు త్రివర్ణ బంధాలను తగిలించుకొనిరి.

సన్మాన పత్రములు స్వీకరించుట

మంత్రులు తాము వెళ్ళిన ప్రతిచోటములో సన్మాన పత్రములను స్వీకరించిరి.

కాసనసభ వ్యవహారాలు

ఆకాగళద్దేశాలకంటే అనుకూలమైన పై కిట్టిస్వీకరించడ్యాన్ని ఆరంభమ్మకీదిన్ ఆధ్యక్షీలోకాన్ని అనందంలో మునుతూ పార్టీ విడిచిపుంటుంది ద్రోణంరాజు లక్ష్మీనారాయణమ్మగారు.

ం ం ం

అన్న మెజారిటీ రామారెడ్డిగారికి రావడంతోనే నెల్లూరు నెలకూ ఒకే చోట కాగల కార్యమీరీతిగా చేసుకు పెద్దలందరు సంతోషిస్తే, కమ్మని గోపాలకృష్ణారెడ్డి ఓడిపోయి మంత్రి పదవిని పోగొట్టుకొని ఒకేసారి ఇంటికి వెళ్ల

వెనక్కు తిరిగి ఒకసారి చూచి ముందుకు నడుద్దాం!

డాక్టర్ వి. రాజేశ్వరరావు గారిని మనం గత పుష్కరంలోపాస్తాం ఇంకా మిగిలిన ం ల్లోనూ కూడా మనకు చూపు వినపుంటుంది. ఆయన కైపాయిడ్, మేహ, అతిమూత్ర వ్యాధి, మహమ్మారిపై మరణం భయం లేకుండా ఆయుర్వేదం ఉపయోగించి వేలాది రోగులకు ఆరోగ్యం ప్రసాదించారు. ఆయన వైద్యులు మాత్రమే కాదు, మంచి రచయిత, కవి, ఉపన్యాసకులు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త కూడా. ఆయన వైద్యులు మాత్రమే కాదు, మంచి రచయిత, కవి, ఉపన్యాసకులు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త కూడా. ఆయన వైద్యులు మాత్రమే కాదు, మంచి రచయిత, కవి, ఉపన్యాసకులు, ఆధ్యాత్మిక ప్రవచనకర్త కూడా.

దేవరాయపల్లెలో 'దేశం' గూండాగిరి!

ఒక్కసారిగా దాడులకు దేవరాయపల్లెలో ఇటీవల తెలుగుదేశం గూండాలు అరాచకం సృష్టించారు. కారంచేడులాగే, గుంటూరుజిల్లా దేవరాయపల్లెలో కూడా ఇలాంటి దుర్మార్గానికి పాల్పడ్డారు. అయితే, ఇక్కడ ప్రతిఘటన ఎదురవడంతో వారి ఆటలు సాగలేదు.

దేవరాయపల్లె సొసైటీకి మొన్న జరిగిన ఎన్నికలలో దేవరాయపల్లె యూనిట్ కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేశారని, ఇది తెలుగుదేశానికి తీవ్ర అగ్రహం తెప్పించిందని, ఆ కక్షతీర్చుకోడానికి వారు ఈ దాడులకు ప్రవర్తించారు.

మరీ దారుణమేమంటే ఈ గ్రామంలోనే పుట్టి, అనంతసాగరం మండల అధ్యక్షుడు శ్రీ నరసిమ్మారెడ్డి వెంకట రామిరెడ్డితో పాటిదారు. అధ్యక్షుడి వాహనం ఎట్టి అయినా ప్రాణాపాయం కలుగలేదు; అక్కడున్న ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈ దాడికి భయపడి దేవరాయపల్లెలోని కాంగ్రెస్ అధిమానులంతా ఊరు వదలి వెళ్ళిపోవడానికి సిద్ధపడుతున్నట్టు చెప్తున్నారు.

దేశంగూండాలు, మంత్రి అండదండలు కాని ఇంత వీరంగం సృష్టిస్తే పోలీసులు కనీసపాటి చర్యకూడా చేపట్టలేదని అలజడిగావుంది. దెబ్బలు తిన్నవారంతా ఆరోపిస్తోమీనుతో పోరు వేశారట. కాని కళ్ళముందే ఇంతటి ఘోరం జరిగినా కొందరు కానిస్టేబుళ్ళు ఆ గ్రామం వెళ్ళినా పడుకుండా ఒక్కరోజు ఆరెస్టు చేయడం వంటివేవీ జరగలేదట. వారికోరికి దోషులనిపోరుమ్మన్నట్టున్నారు పోలీసులు. దురదృష్టమేమిటంటే, ఇంత దాడుణం జరిగినే కాంగ్రెస్ ఎమ్మెల్యే కాని, ఇతర వాయకులుకాని దిన్నిఖండించి, ఆయాదవులకు న్యాయం చేకూర్చలేకపోవడం!

ఆక్కడ జాబాకాల్, ఆనంవారి శ్రీలలో పాల్గొనడానికి వెళ్ళిన కాంగ్రెస్ ప్రతినిధులపై కూడా పిల్లుడు ఎదిరించి దాడులు చేయడం దారుణం.

ఎమ్మార్ రెడ్డివల్లె పేరు తప్పు

ఎమ్మార్ రెడ్డికి పెంగిలేదంటో సొసైటీ అధ్యక్షుడుగా శ్రీ వెంకాగయ్య ఎన్నికైనట్లు చెయ్యడానికి మేము ఇన్నివ

చెప్పగుంటపాళెం తన్నులాట

గూడూరు జాబాకాల్ చెప్పగుంటపాళెంలో సొసైటీ ఎన్నికలో పన్నివ

★ జిల్లా వార్తలు ★

రొకటిమార్గం,తెలిసినవ్- దాని వాటినిచ్చి హింసలు పెట్టడమేకదా! అందులోనూ కొత్తగా మంత్రి పంచవలేకపోతే ఎంత ఓటులెర్డి నాయకత్వం: అంక తెప్పి చేయండి!

29 తేది ఉదయం ఓబులెర్డి శిష్య గణం కొందరు గుంపుగా వెళ్ళి యాదవులకు చెందిన 10 ఇళ్లను ధ్వంసం చేశారట. ఇంట్లో దొరికిన వస్తువులను విధ్వంసం చేసినట్లారట. దీనికి అందిన మనుషులను కర్రలు కటార్లతో చికకవాది వదలిపెట్టారట.

గ్రామ చౌడిపో ఓలకు ఇంటిపై పది 7 వేల రూపాయలు దోచుకొని; 15 కట్టల దియ్యం, కిరోసిన్, ఇక్కెర వాటిలో ధ్వంసించారట ఇళ్లలోవున్న ఆడవారిపై చేయిచేసుకున్నారట. ఆస్తుల వదలి వెళ్ళిపోవడానికి సిద్ధపడుతున్నట్టు చెప్తున్నారు.

దేశంగూండాలు, మంత్రి అండదండలు కాని ఇంత వీరంగం సృష్టిస్తే పోలీసులు కనీసపాటి చర్యకూడా చేపట్టలేదని అలజడిగావుంది. దెబ్బలు తిన్నవారంతా ఆరోపిస్తోమీనుతో పోరు వేశారట. కాని కళ్ళముందే ఇంతటి ఘోరం జరిగినా కొందరు కానిస్టేబుళ్ళు ఆ గ్రామం వెళ్ళినా పడుకుండా ఒక్కరోజు ఆరెస్టు చేయడం వంటివేవీ జరగలేదట. వారికోరికి దోషులనిపోరుమ్మన్నట్టున్నారు పోలీసులు. దురదృష్టమేమిటంటే, ఇంత దాడుణం జరిగినే కాంగ్రెస్ ఎమ్మెల్యే కాని, ఇతర వాయకులుకాని దిన్నిఖండించి, ఆయాదవులకు న్యాయం చేకూర్చలేకపోవడం!

ఆక్కడ జాబాకాల్, ఆనంవారి శ్రీలలో పాల్గొనడానికి వెళ్ళిన కాంగ్రెస్ ప్రతినిధులపై కూడా పిల్లుడు ఎదిరించి దాడులు చేయడం దారుణం.

★ 10 ఇళ్లు ధ్వంసం చేశారు
★ ఆడవారిని అవమానించారు
★ అనంతసాగరం మండల అధ్యక్షుడ్ని కత్తితో పొడిచారు
★ సొసైటీలలో కాంగ్రెస్‌కు ఓటు చేయడమే వీరి కోపకారణమట

వింజమూరు విజ్ఞాన పారితోషికం

వింజమూరు హైస్కూలులో 7 తరగతి పరీక్షలో ఫస్టొమార్కులు తెచ్చుకున్న సైదా తరపతి అనే విద్యార్థికి రాష్ట్రప్రభుత్వం రు 500 ల విజ్ఞాన పారితోషికం మంజూరుచేసింది.

గండిపాళెం స్కూలు ఘనమైన రిజల్ట్స్

గండిపాళెంలోని ప్రాథమిక పాఠశాల స్కూలు విద్యార్థులు మొన్న 10 తరగతి పరీక్షల్లో ఘనమైన ఫలితాలు సాధించారు. 35 మంది పరీక్షలకాస్తే 35 మంది ఫస్ట్ క్లాసులో పాసైనారట అందులో 19 మంది 500కు మించి మార్కులు తెచ్చుకొని తిప్పినిక్ష సాధించారు. పోయినేడాది పరీక్షల్లోకూడా ఇక్కడి విద్యార్థులు సూరు శాతం ఫస్ట్‌క్లాసులు సాధించారు. వాళ్ళలో 18 మందికి నేషనల్ స్కాలర్‌షిప్‌లు, 14మందికి విజ్ఞానపారితోషికాలు అందాయట ప్రిన్సిపాల్ శ్రీ ఎం రెడ్డెప్ప వార్త తప్ప- ఆ సొసైటీ అధ్యక్షుడు శ్రీ మర్రెడ్డి క్రిష్ణారెడ్డి; పొరపాటు పడ్డింది మనవి.

చెన్నూరు నాటకపోటీలు

గూడూరుజాబాకా చెన్నూరు మిత్ర మండలి ఇటీవల నాటక పోటీలు నిర్వహించింది. "అందరూ పిచ్చోళ్లే", "ఇద్దరూ!" ఉత్తమ నాటకాలుగా; శ్రీ పసాల హరికాణ, శ్రీ సి. హెచ్ రాధయ్య, శ్రీ దువ్వూరు రమేష్‌బాబు తదితరులు ఉత్తమనటులుగా ఎన్నికైనారు. మిత్ర మండలి అధ్యక్షుడు శ్రీ బీరి కృష్ణమ్మ పేపరో ఇవ్వవలసినవారు తమ్మకున్నార; 10 మందికి దెబ్బలట. తన్నినవారు, తమ్మబడినవారు ఇరువురూ దేశం దొరలే!

కావలి వస్త్రాపహరణం

టిక్.... టాక్.... మంటూ కారులో నుంచి దిగితే, ఎంతపెద్ద లేడమో అనుకున్నాడు పాపమా గుర్తించక ఓవరు; కాని శబ్దించిన శబ్దమున్నవాళ్ళతోనూ పెట్టుకోవద్దు వుండారని అనుభవపూర్వకంగా తెలిసిపోవడంతో ఆకస్మాత్ లలో

—కారవ 12 వ పేజీలో

•• ఉత్తరక్రియలు



మా తల్లి

సామంతు కృష్ణవేణమ్మగారు

10-7-87 తేది శుక్రవారం స్వర్గస్తురాలైనది.

ఆమె ఉత్తరక్రియలు

22-7-87 తేది బుధవారం శిలాప్రతిష్ఠ

23-7-87 తేది గురువారం ఎత్తుకేవు

పాటూరులో మా స్వగృహమున జరుగును.

ఆమెకు దైవసాన్నిధ్యంలో చిరశాంతి కలగాలని

ప్రార్థిస్తూ-

సామంతు రఘురామారెడ్డి

సామంతు సుబ్బారెడ్డి

కర్త- సామంతు వెంకురెడ్డి

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

ఎండలు... ఎండలు...

ఎండలు ఇంత తీవ్రంగా ఉంటాయని నెల్లూరు ప్రజలు ఊహించలేదు. ఏకాశీ ముందు ఎర్రని ఎండ ఈ సంవత్సరం 7 తేది వచ్చింది.

ఎల్లోగాని, శివాజ్యయర్ల రోగాలే చుక్క నీరులేక... ఇప్పటివరకు వర్షం పడక రైతుల కళ్ళల్లో నీళ్ళు తప్ప! వర్షం లేకపోతేపోయింది; విజ్యాపుర్లో ఏమి లేకపోతేపోయింది; విత్తనాలు కుమ్మరించి నట్టుగా వుంటున్న ఈ ఎండ ఏమిటి? నెల్లూరు జిల్లా రైతాంగం ఎన్ని సంవత్సరాలు ఈ కరువుబాధను భరించి నిలబడ గలుగుతారు? మీరు గమనించారో లేదో గాని రామరాజ్యం ఏర్పడినప్పటినుండి నెల్లూరు క్షామక్షేత్రంగా మారింది. దానికి తెలుగుదేశం ప్రభుత్వమో, ముఖ్యమంత్రి శ్రీ రామారావో కారణమని చెప్పడం తెలివితక్కువ అవుతుందిగాని; నిజం మాత్రం ఇదే!

కలెక్టరు

జిల్లా కలెక్టర్ శ్రీ జన్నత్ హుసేన్ 21 తేది సెలవు పెడుతున్నారు; ఆ తేదీ నుండి శ్రీమతి లక్ష్మీపార్థసారథి భాస్కర్ చార్జి తీసుకుంటారు.

జన్నత్ హుసేన్‌గారికి వారంరోజుల నుంచి వీడ్కోలు సభలతో ఊపిరి తిర గడంలేదు. ఉద్యోగులు, అధికారులు, మిత్రులు పోటీ పడి ఆయనను వీడ్కోలు సభలకు పిలుస్తున్నారు. రెండేళ్ళ స్వల్ప వ్యవధిలో ఇంత అభిమానం, స్నేహ సంపద సంపాదించుకోగల్గిన జన్నత్‌హుసేన్ ధన్యుడు

ఎస్. పి., డి.ఆర్.ఓ. బదలీ?

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పూర్ణచంద్రరావు త్వరలో బదిలీ కానున్నారని తెలుస్తోంది. తెలుగుదేశం పార్టీ క్లిష్టపరిస్థితిలో వున్న ఒక సర్కారు జిల్లాలో ఆయన 'సేవలు' వినియోగించు కోవాలని ప్రభుత్వం తలపెట్టిందట

* * *

డి. ఆర్. ఓ. గా కార్యకారిత్వం, మంచితనం గల్గిన స్నేహితుడుగా జిల్లా లోని అన్నివర్గాల ప్రజలకూ పరిచితు లైన శ్రీ వెంకట్రామయ్యకూడా నెల్లూరు వదలి పోనున్నారని అనధికార వార్త.

వివాహ సమాచారం

మీబిడ్డలకు వివాహంచేయ సంకల్పిస్తే వెంటనే మమ్ములను సంప్రదించి. మీ వివరాలు తెలియజేయండి మీ స్థాయికి సరిపోవు వధూవరుల వివరాలను తెలిపి వివాహ శుభకార్యమునకు తోడ్పడతాము

సుమంగళి

వివాహ సమాచార కేంద్రము,

5/197 పాలిపీధి, స్టోన్‌హౌస్‌పేట

నెల్లూరు - 524 002

...వస్తుతానికి ఆయనినెలకొని పైవెళ్తున్నారు.

కొత్త రోటరీ గవర్నర్ తారాచంద్ దుగార్

రోటరీ జిల్లా గవర్నర్‌గా ఎన్నికైన శ్రీ తారాచంద్‌దుగార్ 16 వ తేదీ గూడూరు వి ఎం ఆర్ కమ్యూనిటీహాల్‌లో కన్నుల



పండుగగా జరిగిన సభలో పదవీస్వీకారం చేశారు. ఆయన గూడూరు రోటరీ క్లబ్ సభ్యుడు.

ఈ సభలోనే, రోటరీ జిల్లా కార్యదర్శి డాక్టర్ కె. సీతారామయ్య, కోశాధికారి శ్రీ దొడ్ల భాస్కరరెడ్డికూడా ప్రమాణం స్వీకరించారు. మాజీ గవర్నర్లు డాక్టర్ జి. రాధాకృష్ణమూర్తి, కె రామకృష్ణ రావు, లయన్స్ గవర్నర్ శ్రీ వెంకటేశ్వర్లును సన్మానించారు.

నీటికరవు: ఫిర్యాదు

ఆవులలోని కొన్ని ప్రాంతాలలో నీటి కరువు తీవ్రతరమవుతున్నది. బావులు ఎండిపోయాయి; కొళాయిపీళ్లు అంతంత మాత్రం. కొందరు లోజాస్కానంచేయటం కూడా మానుకోవలసి వస్తున్న దంటున్నారు.

ఇదిట్లావుంటే కోధణనగర్ పరిస్థితి దయనీయమని అనగరవాసి ఒకరు వ్రాస్తున్నారు. వున్న ఒక పబ్లిక్ కొళాయి మూలబడితే ఒకరుచేసిన బాధనే లేదట! కొళాయిలకు నీటిసరఫరా ద్వారా అంతర్‌గ్రౌండు టాంకులు, మోటార్లు వున్న అదృష్టవంతులకే ఆ నీళ్ళు ప్రాప్తమట. ప్రక్కనున్న అరవిందనగర్‌లో అంత కోరుగా నీళ్ళు వస్తుంటే మా దుర్గతి ఏమిటి అంటారు ఆతను.

కోధణ నగరవాసులగోడు కాస్త వినాలండి!

రైళ్ళలో స్మగ్లింగ్- సబ్ కలెక్టరు దాడి

గూడూరు రైల్వే స్టేషనునుంచి సంవత్సరాల తరబడి నిరాటంకంగా, నిరాఘాటంగా జరిగిపోతున్న బియ్యం స్మగ్లింగ్‌పై గూడూరు సబ్ కలెక్టర్ శ్రీ రేమాండ్స్ పీటర్స్ పెద్ద యుద్ధమే ప్రారంభించారు. తరచు స్టేషన్‌పై దాడి చేసి మూటలన్నింటినీ స్వాధీనం చేసు కుంటున్నారు. ఇప్పటికి దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే బియ్యం స్వాధీనమయ్యాయట. సమాచారం అందితే తొన్నకోవున్న స్మగ్లర్ల ఇళ్లపైకూడా దాడులు జరపుతున్నారు.

ఈ బాధ పడలేక స్మగ్లర్లు గూడూరు నుంచి పెద్దపరియ రైల్వే స్టేషన్‌కు వివాదా ఎత్తేశారట. అక్కడకుకూడా వెళ్లాడు శ్రీ పీటర్!

గూడూరునుంచి మద్రాసుకు బియ్యం స్మగ్లింగ్ అనేది సంవత్సరాల తరబడి సాగుతున్న వ్యాపారం. ఎన్నిసార్లు పత్రికలలో విమర్శలు చేసినా, ఎంత అలజడి రేగినా పట్టించుకున్నవారు లేరు. ఇన్నేళ్ళకు గూడూరుకు, రైల్వే ప్రయాణికులకు ఈ 'పీడ' తొలగించడానికి శ్రీ పీటర్ సిద్ధంకావడం సంతోషదాయకం కదా!

లాయర్ జన్మదినం

లాయర్ వారపత్రిక 8 వార్షికోత్సవం ఈనెల 8 వ తేది టౌన్‌హాల్‌లో సినీ ఇవ నమ్మగ్గంగా జరిగింది. విశ్రాంత శ్రీ ఎన్ గోపాలరెడ్డి అధ్యక్షించారు. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ టి. రమేష్‌రెడ్డి మాట్లాడారు; నాటకరంగ పితామహుడు శ్రీ గాదేపల్లి రామయ్యను సత్కరించారు; నూతన సినీ కవి శ్రీ వెన్నెలకంటి రాజేశ్వరప్రసాద్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు; సంపాదకుడు శ్రీ టి. రాజగోపాలరెడ్డి స్వాగతాదు లాదరించారు.

ఇటీవల "ఎర్రని చిల్లరోళ్లు" అని తిట్టినా, భరించి పోళ్ళదగ్గర గంటలకొద్దీ కాలం కృష్ణ ఆభిమానులు తమ సినీ భక్తిని ఇబ్బందిగా ప్రదర్శించాలని ఉద్బోధించారు రమేష్‌రెడ్డి ఈ సభలో. ఇందుకు తనను 'మార్గదర్శకం'గా తీసుకోవాలని కూడా ఉద్బోధించారు రమేష్‌రెడ్డి!

దోమలు ఎక్కువయ్యాయి!

ఫాగింగ్ మెషీన్ ఉపయోగించడం ప్రారంభించిన తర్వాత టపులతో పొరల మీద దోమల దండయాత్ర తీవ్రతరమై పోయిందని గోలగావుంది. ఆ యంత్రం వీధులలోవుండేదోమలను ఇంట్లోకితరుము తున్నదని, దానితో ఇంట్లోనివారు నిద్ర మానుకొని వీధుల్లోకి పరుగెత్తవలసిన అవసరం కలుగుతున్నదని అంటు న్నారు.

ఫాగింగ్ మెషీన్ వల్ల ఇట్లా జరుగు తున్న దనుకోవడం పొరపాటుగా వుంటుంది. అయితే దాన్ని సరిగా ఉపయోగించనందువల్ల ఆశించినఫలితాలు లభించవు. ఈ మెషీన్ ద్వారా మందు కొట్టడం మొదలుపెట్టిన ప్రాంతంలో కూడా ఒక్కసారి పూర్తిగా కొట్టడంలేదు; రెండు వీధులుకొట్టి రెండువీధులు వదలేటప్పటికి, కొట్టినవీధుల్లోని దోమలంతా కొట్టనివీధుల

-కొరవ7 వ పేజీలో

కృతజ్ఞతలు



చిల్లకూరు మండలం, తిప్పగుంటపాళెం

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘమునకు

12-7-87 తేది అత్యంత ప్రతిష్ఠాకరంగా జరిగిన

ఎన్నికలలో నన్ను అధ్యక్షునిగా అత్యధిక

మెజారిటీతో గెలిపించిన ఓటరు మహాశయులకు

శ్రేయోభిలాషులకు, నా విజయానికి కృషిచేసిన

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి

(రెవెన్యూ శాఖామాత్యులు)

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి

(ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు)

శ్రీ యద్దల వేణుగోపాలరెడ్డి

(చిల్లకూరు మండలం తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు)

శ్రీ బల్లి దుర్గాప్రసాద్ (గూడూరు శాసనసభ్యులు)

శ్రీ యారం వెంకటసుబ్బయ్య

(అధ్యక్షులు, మండల ప్రజాపరిషత్, చిల్లకూరు)

గార్లకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ

సొసైటి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయగలనని

మనవిచేస్తున్నాను.

-యద్దల మధుసూదనరెడ్డి

బాబు

(మొదటి పేజీ తరువాయి)

న్నాయి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

ఇంత దర్పంగా ఎన్టీ ఆర్ వెనక్కు తగ్గకపోగా, ఈ ఆంతపెద్దన్న క్రిమినల్ కేసును ఉపసంహరింప చేయడం అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నది. ఏ అవసరం కోసం ఆయన పార్టీ పదవులు కూడా కూడా పెట్టి వీరికి పెద్దపీట వేస్తున్నారన్నది ఎవరికీ అర్థం కాని ప్రశ్న.

ఈ రకంగా ఇట్లా జరుగుతుంటే, ఇంకొక ప్రక్క పార్టీలో ఈ విస్తరణ ప్రకంపనలు చాలా విస్తారంగానే వ్యాపిస్తున్నాయి. దాదాపు నాలుగేళ్ల సంశయం తర్వాత ఎన్టీ ఆర్ తెగించి తన అల్లుడ్ని మంత్రివర్గంలోకి తీసుకున్నారు. ఇది చంద్రబాబుకు సుతరామూ ఇష్టంలేదు. వెంకటేశ్వరరావు మంత్రి కాకుండా ఎన్నేళ్లు అడ్డుకున్నారో ఆయనే! అల్లుడ్ని మంత్రిచేస్తే చెడ్డపేరు వస్తుందనే భయం పెట్టి ఎన్టీ ఆర్ ను మెత్తపరుస్తూవచ్చారు. ఇక ఇప్పుడా పాచిక పారలేదు.

ఈ నూతన పరిణామంతో పార్టీలో గుర్తింపే బాబుకు ప్రాధాన్యత మారు తారం కేవలం ఆర్థిక దౌర్భాగ్యంతో "బాబు ఏమను కుంటారో" అనే ధీమాతో వున్న ఎమ్మె ల్యేలుకూడా వెంకటేశ్వరరావు ఇంటివైపు నిర్భయంగా సాగిపోతున్నారు.

జయకృష్ణతోసహా, కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న వత్తిడిని తట్టుకోలేకనే ఎన్టీ ఆర్, వెంకటేశ్వరరావుకు మంత్రి పదవి ఇచ్చారని అంతఃపురాలలో వినిపిస్తున్న వార్త. ఈ వత్తిడి మంత్రిపదవి తోనే ఆగదని, పార్టీలో, ప్రభుత్వంలో 'బాబు' ప్రమేయం తగ్గిపోవాలనేంతవరకు పోతున్నదనికూడా తెలుస్తోంది.

వెంకటేశ్వరరావు మంత్రిత్వ ప్రభావం ఎంతమేరకు వుంటుందో ద్వితీయశ్రేణి నాయకత్వంకోసం జరిగే కీచులాటలో ఏ అల్లుడు పైచేయి సంపాదిస్తాడో ఇప్పుడే చెప్పడం కష్టంకాని, చంద్రబాబు భవిష్యత్తుకు గ్రహణం పట్టిందనేది మాత్రం వాస్తవం. ★



అమరనాథ రెడ్డి

మాజీమంత్రి, శాసనసభ్యుడు, చిత్తూరు జిల్లాకాంగ్రెస్ ప్రముఖుడు శ్రీ ఎన్. అమరనాథరెడ్డి హృద్రోగంతో 13 తేది వుదయం ఢిల్లీలో హఠాత్తుగా మరణించారు; ఆయన ఆరోజు రాష్ట్రపతి ఎన్నికలో తన ఓటును ఢిల్లీలో వేసివుండవలసింది. ఆయనవయసు 60సంవత్సరాలు.

అణగిమణగివున్న అసమ్మతీయులకు కొత్తవూపిరి పోసినట్లయింది. బాబు తోరగిట్టక ఆయనతో విరోధించి ఏమీచేయలేక మలగులాటు పడుతుండిన వారికంతా ఇప్పుడు పెద్ద అవకాశం లభించింది. ప్రమాణస్వీకారం తర్వాత వెంకటేశ్వరరావు ఇంటిచుట్టూ గుమికూడినవారంతా వీరే!

బాబు అభీష్టానికి వ్యతిరేకంగా వెంకటేశ్వరరావును మంత్రి చేయడంతోపాటు, అసలు మంత్రివర్గ విస్తరణ విషయం

కె. ఎల్. ఎన్. ప్రసాద్

రాజ్యసభ సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, 'ఆంధ్రజ్యోతి' అధిపతి, పారిశ్రామిక వాణిజ్యవేత్త, సౌజన్యమూర్తి శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్ 16 తేది రాత్రి హైదరాబాదులో అకాలమరణం పాలయ్యారు. ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

రాష్ట్రపతిఎన్నికలో హైదరాబాదులో 13 తేది ఓటు వేస్తుండిన ప్రసాద్ ను టి. వి లో చూచినవారికి ఆయన మరణ వార్త నమ్మశక్యం కాకుండైంది.

నెల్లూరు ముచ్చట్లు

(6 వ పేజీ తరువాయి)

లోని బంద్లకో ఆశ్రయంపొంది నివాసుల రక్తాన్ని పానీయంగా త్రాగుతున్నాయి. ఫాగింగ్ మెషీన్లవల్ల దోమలు ఎక్కువయ్యాయనే అభిప్రాయం కలగడానికి ఇదే కారణంగా వుంటుందని మా అభిప్రాయం.

కారణం ఏదైతేనేమి టవున్లలో దోమల బాధ దుర్భరమైపోయింది.

గూడూరు రోటరీ

గూడూరు రోటరీక్లబ్ కు నూతన కార్యవర్గం ఎంపికైంది. అధ్యక్షుడుగా శ్రీ పి. ఎన్. మదనమోహన్, కార్యదర్శిగా శ్రీ పి. ఎస్. ఎన్. రాజు, కోశాధికారిగా శ్రీ డి. భాస్కరరెడ్డి ఎన్నికైనారు. మాజీ అధ్యక్షుడు శ్రీ రామమోహనరావు వీరిచేత పదవి ప్రమాణాలు చేయించారు. సభకు శ్రీ కె. వి. నాగరాజశర్మ వందనాలు చెప్పారు.

మరణవార్తలు

జిల్లా సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ సామంతు మల్హారెడ్డి తల్లి శ్రీమతి కృష్ణవేణమ్మ (80) 10 తేది కాలధర్మం చెందింది. సామంతు రఘురామరెడ్డి ఆమె పెద్దకుమారుడు; స్వర్గీయ ఆల్తూరు రామరెడ్డి సతీమణి ఆమె ఏకైక కుమార్తె.

మల్హారెడ్డి సోదరులకు, సతీ వియోగంలో వున్న 87 ఏళ్ళ వారితండ్రి వెంకురెడ్డిగారికి మా సంతాపం తెలియజేస్తున్నాము.

• • •

గూడూరు న్యాయవాద ప్రముఖుడు శ్రీ కె. వి. రమణయ్య (63) 12 తేది గుండెపోటుతో శివ్వపాటులో ప్రాణాలు విడిచాడు. ఆయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

రమణయ్య సౌమ్యుడు, స్నేహపాత్రుడు; నెల్లూరు స్వస్థానీయుడు; మాజీ పి. పి. శ్రీ టి. రామమూర్తి వావమరది. వియ్యంకుడు. ఆయన కుటుంబానికి మా సానుభూతి.

నెల్లూరు బజారు

9672 (మొలగొలుకు)	1900.00
ఐ ఆర్. 20	1600.00
సన్నాలు	1450.00

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా, ముత్తుకూరు మండలములోని లింగాయపాళెం గ్రామములోని నా తాలూకు, భూములు, తోటలు, మిరపతోట మరియు గూడూరు టౌనులోని ఇల్లు, ఖాళీస్థలాలు వగైరా యావత్తు స్థిరాస్తులను వృద్ధాప్య కారణముచేతను, నాకు అందుబాటులో లేనందున అమ్మదలచినాను. సదరు ఆస్తులయందు నాకుతప్ప ఇతరుల ఎవ్వరికిన్ని ఏలాటి హక్కులేదు. కావలసినవారు ఈ క్రింది అడ్రసులో సంప్రదించవలయును.

ఇట్లు,
సోమయాజుల శ్రీలక్ష్మమ్మ
C/o. వి. అంకిరెడ్డి, అడ్వొకేటు
16/49 తిక్కరాజువారివీధి
నెల్లూరు

నెల్లూరు ప్రిన్సిపల్ అడిషనల్ మునసబ్ కోర్టులో

I. A. No. 782 of 81

O. S. No. 779 of 78

పి. కె. దొరస్వామి — పిటిషనరు

1. చన్నారెడ్డి మోహనమ్మ భర్త బుజ్జమ్మ
2. చన్నారెడ్డి కృష్ణవేణమ్మ
3. తన్నారెడ్డి వసంతరెడ్డి
4. చన్నారెడ్డి మురళిరెడ్డి

సా. జనమపుగు, కోవూరు తాలూకా అనువారికి. — రెస్పాండెంట్లు

నోటీసు

పై నంబరుగల పిటీషనులో మీకుగల అభ్యంతరాలను 24-7-87 తేదిన పగలు 10 గంటలకు పైకోర్టులో హాజరైతెలుపుకోవలసినది. లేనియెడల మీ తరఫున ముందు విచారింపబడును.

-యస్. వి. శర్మ
పిటిషనరు తరఫు అడ్వకేటు

బి.సి.హాస్పిటల్-నెల్లూరు

డా. ఎ. జె. సెల్వపాండ్యన్,
డా. ఫిలిఫ్ కొరులె కార్యక్రమం

పేరెన్నికగన్న పై వైద్య నిపుణులు దిగువ తెలిపిన తేదులలో ఆసుపత్రి కిస్పెన్సరియందు రోగులను పరీక్షించి తగు సలహాలనిచ్చెదరు. ఈ సదవకాశమును రోగులు ఉపయోగించుకొనగలరని ఆశిస్తున్నాము.

1) డా॥ ఎ. జె. సెల్వపాండ్యన్: ఎముకలు, పోలియోవ్యాధి వైద్యనిపుణులు 21-7-87, 22-7-87

2) Prof. Dr. Philip Korule M. S., M. Ch., (Plastic Surgeon, Head of Dept., C. M. C. Hospital Vellore.) 12-8-87 నుండి 14-8-87 వరకు
(Cleftlip, Cleft Palate, Correction of facial Deformities, (Burns, Scars, Skin Grafting.)
గ్రహణమొర్రి, ముఖమునకు సంబంధించిన పెరుగుదలలో లోపములను కాలిన, తెగిన మచ్చలను సరిచేయుటలో నిపుణులు)

మెడికల్ సూపరింటెండెంటు డా॥ దేవరాజ గారిని సంప్రదించండి.

అశ్వనీ బార్ & రెస్టారెంట్

దర్గామిట్ట :: నెల్లూరు.

17-7-87 తేది శుక్రవారం పునఃప్రారంభం

అనుభవజ్ఞులైన మేనేజ్ మెంటుతో రుచికరమైన వంటకాలకు ఆహ్లాదానిచ్చే పానీయాలకు విచ్చేయండి!

★ శుభాకాంక్షలు ★

10-7-87 శుక్రవారం ఉదయం 10 గంటలకు మా మిత్రులు రొటేరియన్ సాధు నరసింహరావు తన "కామాక్షి డీలక్స్ థియేటర్"ను సింహపురి పట్టణ ప్రజలకు అపూర్వ కానుకగా ప్రారంభించిన సందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు

ఇట్లు
రొటేరియన్ వొమ్మిన సుబ్రహ్మణ్యం

సి. సి. సుబ్బరాయుడుశెట్టి	మోడెం వెంకటేశ్వర్లు
జి. ఎ. రమణయ్య	ఆర్. వెంకటేశ్వర్లు
కాదం వెంకటనారాయణ	వొమ్మిన సురేంద్రబాబు

★ నిర్యాణము ★



స్వభాననామసంవత్సరం ఆషాడ శుద్ధ దశమి సోమవారము 6-7-87 తేది ఉదయము 6.50 గంటలకు

గొట్టిపాటి చంద్రయ్యనాయుడు

స్వర్గస్థులైనారు.

వారి ఉత్తరక్రియలు తేది 20-7-87 సోమవారము కావలి రాజావారి వీధిలోగల మా స్వగృహమునందు జరుగును.

గొట్టిపాటి లక్ష్మమ్మ	బాలసుబ్బానాయుడు
భార్య	కుమారుడు
మంజుల	నవీన్ కుమార్, గిరిధర్
కోడలు	మనుమలు

The Nellore District Co operative Marketing Society Ltd.,

Stonehousepet, Nellore-2

Sealed Quotations are invited for the supply of lorry tyres along with tubes and flaps from reputed dealers as per the following specifications.

Size : 10×20 16 ply rate Nylon
No. of tyres required; 6 sets (6 tyres+6 tubes+6 flaps)
Rates to be quoted for different Makes like CEAT MODI, M. R. F. etc.

Interested parties may send their quotations in a sealed cover to the undersigned before 5-00 P.M. on 20-7-1987. The rates shall be quoted for one set (1 tyre+1 tube+1 flap) inclusive of all taxes. Quotations will be opened at 5 P.M. on 20-7-1987 and interested Parties may attend for the opening of tenders. The rates offered shall be valid for one month. The under signed reserves the right to accept or reject the rates offered without assigning any reason. Payment will be made by cheque on receipt of stocks.

BUSINESS MANAGER.

వరి విత్తనం
9672-96,9672
మేలైన వరి విత్తనములు
మావద్ద గలవు.
కావలసినవారు:
డా. ఇస్కా. విజయకుమార్ రెడ్డి
14/378, ...వీధి, నెల్లూరు-1

SUGUNA
అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు
సుగుణా
Phones:5189, Res:5152
M/s. మూర్తి ఇంజనీరింగ్ కం
మహిళాపు పేటరోడ్డు, నెల్లూరు-1



ONIDA
Neighbours' envy. Owners' pride.
J. V. C. JAPAN
ఆథరైజ్డ్ డీలర్స్
సేల్స్ అండ్ సర్వీస్
శ్రీదేవి ఏజెన్సీస్
5, రాయాజీవీధి, నెల్లూరు.
ఫోన్: 5994

ఇస్కపల్లి గ్రామపంచాయితీ
టెండరు నోటీసు
తే 13-7-87

నెల్లూరు జిల్లా అల్లూరు మండలము ఇస్కపల్లి గ్రామ పంచాయితీకి ఈ క్రింద సరఫరాలించిన వస్తువుల రశీదుపాటిగా 1987-88 సంవత్సరమునకు వస్తువు తేది 24-7-87 తేది సాయం త్రము 3 గంటకు పంపించిన టెండర్లు స్వీకరించబడును. ఆదేరోజు సాయంత్రము 4 గం.లకు టెండరుదార్ల సమక్షమునే టెండర్లు తెరువబడును. టెండరులో పాల్గొనదలచినవారు యీ క్రింద వివరించిన ప్రకారము ధరావత్తు చెల్లించవలయును. యితర వివరములకు ఆఫీసు పనివేళలలో కార్యాలయములో తెలుసుకొన వచ్చును.

క్ర. నెం. 1. వివరము - ఆరుగుల ట్యూబ్‌లైట్ సెట్లు బిగించుట, ట్యూబు స్టార్టరు అన్ని ఫిటింగులతో. ధరావత్తు 100/-

క్ర. నెం. 2. వివరము - ఆరుగుల ట్యూబ్ లైటు, చోక్ స్టార్టరు వరిపరిగా ఆన్ని ఫిట్టింగ్ ధరావత్తు 100/-

క్ర. నెం. 3. వివరము - 40 W బల్బులు ధరావత్తు 50/-

పెద మీయమ్మాయ్య సర్పంచ్

కావలి డి. ము|| కోర్టులో
O. S. No. 156/87
రావెంకటరెడ్డి -వాదులు
వారిరెడ్డి సుశీలమ్మ W/o. లక్ష్మయ్య -ప్రతివాదులు
డోర్ నెం. 8-26-9 కావలి
ఆమనారికి

ఈ దావాన వాది పై దావాకు దావా దాఖలు చేసియున్నందున నీవు నోటీసు నిమిత్తం తే 27-8-87 తేదీ వాయిదా వేయబడి యున్నది. ఆ దినం పగలు 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట నీవు హాజరయి ఆక్షేపణలు తెల్పుకోవలెను. తెలియపరచని యెడల మీరు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

-ఎం. కృష్ణమూర్తి
-ఎం. ఈశ్వరప్రసాద్
అడ్వకేట్స్, కావలి

నెల్లూరు ప్రిన్సి|| కోర్టులో
E. P. No. 291 of 85
O. S. No. 1163/81

పిన్నంరెడ్డి రమణారెడ్డి -వాది
నెల్లూరు శివారెడ్డి -ప్రతివాది

— వేలం ప్రకటన —

ప్రతివాది తా లూ కు పై తృణ ఆస్తిను 17-8-87 తేది ఉదయం 10-30 గంటలకు పై కోర్టులో వేలం వేయబడును పాటదారులు హాజరై పాట పెట్టుకొనవచ్చును.

— షెడ్యూలు —

నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిష్ట్రేషను నెల్లూరు సబ్ రిజిష్ట్రేషను నెల్లూరు తాలూకా సౌతమోపూరు గ్రామము.

60 అంకణముల ఖాళీ స్థలములో 4½ అంకణముల మిద్దె యిల్లు మరియు 2¼ అంకణముల పెంకుటి పరంపరా హద్దులు:

తూర్పు) వేదిరెడ్డి గోపాలరెడ్డి మిద్దె ఇంటి గోడ దక్షిణము) పబ్లిక్ రోడ్డు పడమర) పబ్లిక్ రోడ్డు ఉత్తరము) వేదిరెడ్డి గోపాలరెడ్డి గోడ కొంతవరకు, మోపూరు రామిరెడ్డి గోడ కొంతవరకు ప్రతివాదితాలూకు 3 అంకణముల స్థలము.

వాది విలువ రూ. 10,000/-
అమీనా విలువ రూ. 11,000/-
Encumberences-NIL.
Further Hearing 24-8-87

-సిరిరెడ్డి సత్యనారాయణ
డి హో. తరపు న్యాయవాది

కావలి డి. ము. కోర్టులో
O. S. No. 183/87

యన్.వి.ఐ. కావలి -వాదులు
సోమయ్యగారి పోలమ్మ -ప్రతివాదులు వగైరా

1) సోమయ్యగారి పోలమ్మ S/o. రామయ్య
2) వాయిల్ల చిన్నరాములు S/o. రామయ్య అనువారికి సెకి రామచంద్రాపురం, కావలి తాలూకా.

ఈ నె ఆసిన వాది మీపయిన దావా దాఖలుచేసియున్నందుకు మీకు నోటీసు నిమిత్తం 7-8-87 తేదికి వాయిదా వేయబడియున్నది. ఆ దినం పగలు 10-30 గంటలకు పై కోర్టువారి ఎదుట మీరు హాజరయి ఆక్షేపణలు తెలుపుకోవలెను. తెలియపరచని యెడల మీపైన ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

-యం. క్రిష్ణమూర్తి.
-యం. ఈశ్వరప్రసాద్
వాది తరపు అడ్వకేటు

పినాకినీతీరం
(1వ పేజి తరువాయి)

లకు చింతకాయలు రాలనట్లే మాటలకు మంత్రిత్వాలు రావుగదా! ఒక్కో చిత్త పుట్టిన వేళావిశేషాన్ని బట్టి మళ్ళీ చిత్త పుట్టకపోవడమో, పుట్టినా ప్రత్యేక పోవడమో జరుగుతుంటుంటారు అట్లా శ్రీనివాసులురెడ్డి మంత్రిత్వయోగం మరొకరికి అవకాశం కలిగించా చేస్తున్న దేమో: అంతే అనుకోవాలి!

మంత్రిగా కూడా శ్రీనివాసులురెడ్డి ఏకాకి అనుకోవడం పొరపాటేమోననిపిస్తుంది. జిల్లా ప్రజా ప్రతినిధులకు కూడా క్యాబినెట్ హోదా దానం చేయబోతున్నారు ముఖ్యమంత్రి అది జరిగినపుడు శ్రీ తేగా నారసింహారెడ్డి మంత్రి సమానపుతారు అప్పుడు ఒక క్యాబినెట్ మంత్రికి అంతోక క్యాబినెట్ మంత్రి తోడవుతాడు గదా? నారసింహారెడ్డి మంత్రిసమానుడేగాని మంత్రికాడు గదా? అనా మీ సంశయం? ఆయన శ్రీనివాసులురెడ్డి అనుచరులకాని సహచరుడు కాదనా మీ సందేహం?

సందర్భం వచ్చింది కాబట్టి మాటలో మాట- పాపం, మంత్రి శ్రీనివాసులురెడ్డిగారు పదవులకాలం మోని కని పెంచి లావణ్యవతియైన శ్రీ ప్ర. క కన్య ను నారసింహారెడ్డికిచ్చి వివాహంచేసి కోళ్ళవు గదిలోకిగూడా సాగనంపాడు కాని; రెండునెలలుగా ఆమె మోహం చూడకపోడం కూడా అవకాశం ఇవ్వ డం లేదు! నారసింహారెడ్డి కాలం మేమంది మొన్నటి వరకుమంత్రితో తిరగాడనికరిపోయింది: 'శోభనపు గది'లోకి మళ్ళీ తొంగిచూసే పండు ఏది?

వివ్వరూ ఆ లెక్క
తేసినట్లు లేదు!

బ్యాంక్ ఎన్నికల సందర్భంలో మంత్రిగారికి 110, కాంగ్రెస్‌కు 64, అవంవారికి 42... ఈ విధంగా పార్టీల గ్రూపుల వారిగా లెక్కలు వ్రాశారుగాని; ముగ్గురికి మాట ఇచ్చిన వారెంతమంది అయింది ఎవ్వరూ అంచనా వేసినట్లు దు; వేయడానికి ప్రయత్నించినట్లూ లేదు. అటువంటి త్రిపాత్రాభినయల్ని, త్రిభాషా ప్రవీణుల్ని చూచి మోనపోవలసిందేగాని, వారి లెక్క తీయడం బ్రహ్మదేవుడికికూడా సాధ్యం కాదను కుంటాను.

కొందరు సొసైటి అధ్యక్షులు గెస్టుహౌస్‌కుపోయి మంత్రిగారికి దణ్ణం పెట్టారు; జె. కె రెడ్డికి పూలదండవేశారు; జనార్దనరెడ్డికి నీ వారమే గదా నన్నారు. అనంతారికి నమ్మకం కల్గించారు; ఎన్. సి. కి కన్ను ఎగరేశారు... ఏ రోటి వద్ద ఆ పాట పాడారు; ఏ ఇంటి వద్ద ఆ మాట మాట్లాడారు. అభరుకు ఏమైంది మీకు తెలుసు గదా! హోరాహోరీ పోరాటంలో నేరకుండేట తగలేసుకొని ఇద్ద బొట్ల హూనం చేసుకొని గెల్చి వచ్చినవారికి ఈ దుర్గతి ఎందుకు? తమకు ఎవరిమీద అభిమానం వుందో, తాము ఎవరిని బలపరచదలచు కున్నారో, తమ ఓటు ఎవరికివ్వదం ధర్మమనుకున్నారో ఆ విధంగా ఎందు వల్లచేయలేకపోయారు? వీరిలో వ్యక్తిత్వం ఎందుకు ముగ్గబోయింది? వారిలో దాగిన ప్రవృత్తి ఎందుకు బొటిచెకున్నది? భయము, బంధు ఎందుకు ఏర్పడ్డాయి? వివ్యాపంతులు, వ్యవహారదక్షులు, పోరు కలిగిన వివాయుతివంతులనే భ్రమ భ్రమలో వున్నవారు సైతం దిక్పాలురాలి దయాలతో వుండడం మరి విచారాన్ని కలిగించును.

అధికారానికి, ధనానికి దాస్యం ఎక్కువైపోయింది. తిరుగు పోగుటవకు తినుకునే విలువలంటా నేడు జవే. ఈనాడు దేశంలో రాజ్యాంగరిత్య వుండేది ప్రజాస్వామ్యం; ప్రత్యక్షంగా వుండేది ధనస్వామ్యం. అందువల్ల అది ఏ ఎన్నికగాని, ఏ తరవిగాని కానుల గలవారివే!

ఎక్కడఉంది? ఏడిస్వామి?

ఎక్కడఉంది? ఏడిస్వామి? -అన్నారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగూర్చి ఒక వ్యక్తి సొసైటి ఎన్నికలు అంత సందడిగా, గందరగోళంగా, నరళనంగా, రసవత్తరంగా, సంచలనాత్మకంగా జరుగుతుంటే సుబ్బారెడ్డిగారి పేరు వూరు విలాసమే అంటుతేదేమి అని ఆయన విస్మయం ప్రకటించారు.

నిజమే: జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సహకార ఎన్నికలలో అంతులేదు; అవి పార్టీ లవరంగా జరిగినవి కాదు కాబట్టి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునికైన తనకేమి పని అనుకున్నట్టుంది. అలేమాట మాకీ ఎం. ఎల్. ఎ. శ్రీ జె. సుందరరామయ్య, మాజీ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ మాదాల జానకిరాం అనుకొనివుంటే హైదరాబాదు నుండి ఆకాశమార్గాన నరానరి నమయానికి నెల్లూరుకువచ్చే శ్రమతీసుకోవలసిన అవసరం ఏమిటి చెప్పండి?

మరితాను- సొసైటీ ఎన్నికలలో సుబ్బారెడ్డిగారు బొత్తుగా పోక్యం పెట్టుకో లేకపోవడంకూడా పొరపాటే అవుతుంది చాలా ముందుగా, సంజీవరెడ్డిగారి సహా మేరకు, బహుశా ఆయన వ్యూహాన్ని 'ఓ. కె.' చేయటానికి కాబోలు ఇతరులెవ్వరికి సంప్రదించకుండా ఒక సమావేశాన్ని ఏర్పాటుచేశారు; అదొక పెద్ద 'ప్లాప్' అయింది; దానితో దెబ్బతినిపోయారు సుబ్బారెడ్డి: మళ్లీ సొసైటి ఎన్నికల సమయంలో కాబోలు సంజీవరెడ్డితోటి అట్లా పికారుగా పెళ్ళకూరు రాజ్యం పోయి వచ్చారన్నారు; అంతే, మళ్లీ ఎక్కడా అలికిడిలేదు గలికిడిలేదు!

బహుశా కాంగ్రెస్‌కు వచ్చి పిలిచిన నెల్లూరు మునిసిపాలిటీని తరహా సంచేసిన ఘనకీర్తి దక్కిన తర్వాత, బయటకు రావడానికి ఆయనకు ముఖం చెల్లడంలేదేమో ననిపిస్తుంది. ఏ విషయంలోనూ ఆయన బొరవ తీసుకోలేకున్నారు: ఇష్టం లేకనో, శక్తిలేకనో, లేకగాకనో తెలియదు కారణాలేమైనాగాని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షతకు తాను తాల నరిపించుకున్నారు; అవసరం పించుకున్నారు; ఆ పదవిద్వారా తన కు విలువలేకుండా చేసుకున్నారు. అటువంటి పరిస్థితులలో పదవి తనకు పదవి పోతుందంటే తానే పదవిని వదిలి తే స్తే గౌరవంగా వుండదా? కాదినా మాఇద్దాను గదా అనవచ్చు; కాని అది ఆమోదింపబడలేదు; ఆమోదింపబడకకూడా, ఇటువంటి విషయాల్లో రాజీనామా ఒక ప్రహసనం కాకూడదు. మనస్ఫూర్తిగా వదలినయిండి తన్నుగోవాలనుకుంటే, సీనియర్ వైస్ ప్రెసిడెంటు ఒకరికి చార్జి అప్పగించి వైదొలగితే ఎంత ఆదర్శవంతంగా వుంటుంది; ఎంతగా చిత్తశుద్ధిని చాటుతుంది?

NDU

అదృష్టశాలి గోపాలరెడ్డి
(1వ పేజి తరువాయి)

ముఖ్యమంత్రిగా పాటి అట విడుపుకో 1937 నుండి 1966 వరకు మంత్రిగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, గవర్నరుగా మద్రాసు, కర్నూలు, హైదరాబాదు, ఢిల్లీ, లక్నోలలో 248 మాసాలు సాగింది; మూడవది సాహిత్య పర్వం: 1948 నుండి 38 ఏళ్ళపాటు తెలుగు భాషాసమితి అధ్యక్షత; పాతికేళ్ళపాటు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి అధ్యక్షత; రాష్ట్రాల్ల నుండి కేంద్ర సాహిత్య అకాడమి సభ్యత్వం, 1963 నుండి ఎనిమిదేళ్ళపాటు జ్ఞానపీఠం సభ్యత్వాన్ని గోపాలరెడ్డిగారు నిర్వహించారు.

ఈ మూడుతర్వాతలగా రాజకీయంగా మరొక తర్వాన్ని, సాహిత్యపరంగా మరొక తర్వాన్నికూడా గోపాలరెడ్డిగారి జీవిత భాగంలో చేర్చవచ్చు. ఆయన ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా వుండి, ఆంధ్రలో కాంగ్రెస్ పతాకను పునః రెపరెపలాడించారు. పార్లమెంటు కాంగ్రెస్‌పార్టీ డిప్యూటీ నాయకుడుగా లాల్‌బహదూర్ ప్రధానిత్వంలో ఒకసారి, ఇందిరాగాంధీ ప్రధానిత్వంలో మరొకసారి ఎన్నికైనారు. మొదటిసారి ఈపదవికి గోపాలరెడ్డిగారితో శ్రీమతి విజయలక్ష్మీ పండిట్ పోటీకి ప్రయత్నించింది; కాని లాల్ బహదూర్ అభీష్టమైన వైఖరి నవలం బించినందువల్ల చివరినిముషంలో ఆమె

మృత్యు శకటం

వేసవిలో టొనులన్ను
ఎక్కిచూడు ఓ సారి
బోగిలో వడకాడికి
వెళ్ళొచ్చు వరానికి
అనాధాను కలిపికట్టి
కొలిమిలోన తుక్కికట్టు
ప్రతుకుతీపి పుంతకింక
లావుకు ఇది కుదిపెట్టు.

-కె. వి. ఎస్. రాజు

పుపసంహరించుకున్నది-రెండవ సారి, నిష్పోటిగా ఎన్నికైనారు.

భావ కవిగా బెంగాలీ ఉర్దు అనువాదాలుగాక, రాధాపు పరిహేను గేయ కావ్యాలు వ్రాసి ప్రకటించారు; అందులో చివరిది 'సారథి సిరాజనాలు' గోపాలరెడ్డిగారు 'అమె'కు ఎక్కువగా అర్పిత మైనట్టున్నారు -'అమె' మొదలు 'అమె తెలుగులు' వరకు ఆమె తంతకాన్నే ప్రసురించారు. గోపాలరెడ్డిగారి కవితలోని భావసౌరభ నిధికలకు ప్రతి హృదయము పులకించి తీరుతుంది!

గోపాలరెడ్డిగారికి రేపు ఆగస్టు 5తేదీకి 80 ఏళ్ల నిండుతున్నాయి. ఆయన వయసులో వృద్ధుడేగాని; వుత్సాహంలో, అభిప్రాయాలలో, కార్యక్రమాలలో, కర్తవ్యనలలో ఆయనలో వయసు కనకతరుగా గాఢమైన గాంధీభక్తి, మొక్కవోని కాంగ్రెస్ అనురక్తి, పుత్తమ దేశభక్తి, నవికాలదృష్టి..... గోపాలరెడ్డిగారిలోని ఈ గుణసంతతి మనలను పులకీతులను చేస్తుంది. అటు రాజకీయాలలో, ఇటు సాహిత్య రంగాలలో నవూతనంగా రాణించిన నాయకులు అరుదు. అటువంటి అరుదైన మహావ్యక్తి గోపాలరెడ్డి అధికారవర్గ వ్యక్తిత్వాన్ని ద్రక్కు మనపికమనా తెలియకుండా తన స్ఫూర్తి తనతోని తెప్పుతున్న ఈ అపూర్వ తరుణంలో గోపాలరెడ్డిగారికి హృదయ పూర్వకంగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాము. వారు శతాయుష్మంతులుకావాలని ఆకాంక్షిస్తున్నాము. ★

లక్ష రూపాయల ఖర్చులుమిగిల్చి లక్షలకు లక్షలు నష్టపడుతున్నారు!

షూటింగ్‌లో వుండగానే, పాంచ్ ఏ పిక్చర్స్‌లాగే ప్రశ్నలో తనిచేయడం లేదు. అందుకే మూకుమ్మడిగానే పని చేస్తున్నారు. వారు త్రయంవర్లు నిర్మాతలుకాదు ఒక్కొక్కరే నిర్మాతలందరం, మాసాహార భోజనం పెట్టిన రోజు పోషణంవల్ల బాగా, సాంకేతికనిపుణులు అనుకున్నట్లుతో వున్నారు. ఈ ఖర్చులు తగ్గించడంవల్ల నిర్మాతకు అదా అయ్యేది లక్షరూపాయలే వుంటుంది. "పని ఎంత పండుపరుతో కోందనే విషయం ఆలోచించరేం!" అని ఆదివారం ఒకవుతుత్ర ప్రశ్నించాడు వాళ్ళకు ఇదివరకు మాంసాహారభోజనం, కేటాయి ఖరీద

కావలి మునిసిపాలిటీ దివాలాతీసింది!

కావలి మునిసిపాలిటీ ఆర్థిక స్థితి దారుణంగా తయారైంది. ఖజానాలో సిబ్బందికి జీతాలు కూడా ఇవ్వలేని దౌర్భాగ్య పరిస్థితిలో పడిపోయింది. జూనియర్ కాంట్రాక్టర్లు గత్యంతరం లేక మునిసిపాలిటీ ఆఫీసులో పిచ్చికుప్పలు వేస్తున్నారు. ఇక్కడ పెట్టిన బిల్లులు ఎప్పుడు చెల్లిస్తారో తెలియక వారు తలలు పట్టుకుంటున్నారు.

ఈ పరిస్థితికి కారణం ఎవరు? ఎవరిని ఎవరు నిలదీయాలి? ఎవరు ఎవరికి సమాధానం చెప్పాలి? ఇవన్నీ ఇప్పుడు కావలిలో ప్రజలు వేసుకుంటున్న ప్రశ్నలు.

ఈ పరిస్థితికి ప్రధాన కారకులు ఎవరో ఎవరికీ తెలియదు. ఎందుకంటే ఇక్కడ ఎవరూ ఎవరికీ జవాబుదారీ కాదు. ఎవరూ ఎవరినీ ప్రశ్నించరు. ఎవరూ ఎవరినీ నిలదీయరు. ఎవరూ ఎవరినీ శిక్షించరు. ఎవరూ ఎవరినీ ఏమీ అనరు. ఎవరూ ఎవరినీ ఏమీ అనలేరు. ఎందుకంటే అందరూ అందరే. అందరూ ఒకటే. అందరూ ఒక్కటే.

ఇక్కడ ఎవరికి ఎవరు ఏమవుతారో ఎవరికీ తెలియదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ అర్థం కాదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ అంతుపట్టదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ అవగాహన ఉండదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఆలోచన రాదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఆసక్తి ఉండదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ పట్టదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ అక్కరలేదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ అవసరం లేదు. ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఎందుకు? ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఎలా? ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఎప్పుడు? ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఎక్కడ? ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఏమిటి? ఎవరు ఎవరి ఏమవుతారో ఎవరికీ ఎవరు

సినిమా

(9 వ పేజి తరువాయి)

ఒకసారి ఆలోచించాలి. ప్రేక్షకుల హృదయాలను హత్తుకుపోయే సన్నివేశాలను మన వాస్తవికంలోనే చిత్రీకరించవచ్చు. తద్వారా పరిశ్రమకు ప్రసిద్ధిపొందిన ఎంతో సుందరమైన ప్రదేశాలు మన రాష్ట్రంలో లేకపోలేదు. గాన్పుకోసం విదేశాలకు వెళ్ళటం అనవసరం. అసలు ఇలాంటిది అనవసరమైన ఖర్చు అని నిర్మాతలు గుర్తించే రోజు ఇట్టే దూరంలో లేదు. అప్పుడే తెలుగు చిత్ర పరిశ్రమకు మళ్ళీ మంచిరోజులొచ్చినట్టు లెక్క.

ప్రజలను ఒప్పించడం అంత తేలికకాదు

యాభై ఏళ్ళ దక్షిణ భారత చలన చిత్ర వాణిజ్య మండలి చరిత్రలో ఇది వరకెన్నడూ లేనంత తీవ్రమైన పోటీలతో జరిగిన ఎన్నికలు ముగిశాయి. ప్రోగ్రెసివ్ గ్రూప్‌కు చెందిన డి. వి. ఎస్. రాజు వర్గంలోని జి. వెంకటేశ్వరన్‌తో పాటు 36 మంది అభ్యర్థులు ఘన విజయం సాధించారు. ఎన్నికలముందు తరచ్వరవిందారోషణలతో ఎంతో కోలాహలం జరిగింది. తమను విజయవాడ నిజం భావనున్నారని డెమొక్రటిక్ వర్గానికి నాయకత్వం వహించిన దాసరి నారాయణరావు ప్రకటిస్తే దానిని విజయవాడినీకు ఇలాంటి మర్దరు తాను ఇన్నేళ్లలో ఎప్పుడూ చెప్పలేదని ఖండించారు. ఈ రెండు వర్గాలూ తెలుగు పరిశ్రమలోనే ఉండటంతో వ్యక్తిగత దూషణలతో ఈ స్పర్ధ ఎంత తీవ్రరూపం దాల్చిందో పాఠకులకు విదితమే.

ఈ మండలి అధ్యక్షుడుగా ఎన్నికైన జి. వెంకటేశ్వరన్ సినిమా పరిశ్రమాభివృద్ధికై తాను చేపట్టిన ప్రణాళికలగురించి తెల్పుతూ, దూరదర్శనలో ప్రతి శని ఆదివారాలనాడు చలన చిత్రాల ప్రదర్శన వల్ల సినిమారంగానికి తీవ్రమైన ముప్పు వాటిల్లింది. ఆ ప్రదర్శనలను ఆపాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తాను,'' అన్నారు.

ప్రజలకు కొత్త తిరుబడి ఉండేది శని ఆదివారాలనాడే. అరోజుల్లో చక్కని చిత్రాలు ప్రసారం కావడం వల్ల ప్రజలకు చూడడానికి ఎంతో వీలుగా ఉంది. హాయిగా ఇంటి పట్టునే కూర్చుని చూడగల్గుతున్నారు. మిగతావారాలలో ప్రదర్శిస్తే, వీటికి చూడడానికి ఎలా వీలు అవుంది? ఇలాంటి నిర్బంధాలు విధించడం వల్ల ప్రజలు సినిమాలు చూడడానికి థియేటర్లకు వెళ్తారా? బలవంతంగా సినిమాలు చూపేలాచేయడం ఎవరి తరం? ప్రజల కష్టసుఖాలనుకూడా గుర్తించి జి. వెంకటేశ్వరన్ ఇలాంటి ప్రకటనలు చేయవలసి ఉంది. ఇప్పుడే, ఆటోరిక్షాలలోనో ప్రయాణ ఖర్చులు భరించి, కష్టపడి టిక్కెట్టుకొని చెత్త సినిమాలుచూడడంకన్నా హాయిగా ఇంటి పట్టునే టీవీముందు ఇంటిల్లిపాది కూర్చొని, ఏమాత్రం వ్యయంలేకుండా టి. వి లో సినిమాలుచూసే మహదవకాశాన్ని ఎందుకు పోగొట్టాలి? నిర్మాతలు లాభాలు సంపాదించుకోవడంకోసం ప్రజలు ఈ అవకాశాన్ని పోగొట్టుకోవాలా? టి. వి.లో ప్రదర్శించబడే చిత్రాల కన్నా చక్కని చిత్రాలను నిర్మించినవారు ప్రజలు వారంతటవారే థియేటర్లకు ఎగబడతారు. అందుకే, చక్కని చిత్రాలు తయారయ్యేలా నిర్మాతలను ప్రోత్సహించే బాధ్యత మండలి పైన ఎంతైనా ఉందన్న విషయాన్ని జి. వెంకటేశ్వరన్ గుర్తించాలి. ★

చిత్ర సమీక్ష

(9 వ పేజి తరువాయి)

న్యాయవ్యవస్థలోని అసమర్థతను ఎత్తి చూపుతాయి. జైల్లోవున్న నరేంద్రను లాయర్ మాలతి కలుసుకునేందుకు చేసిన ప్రయత్నం బాగుంది.

చిత్రాన్ని మొదటినుంచి మలుపులు తిప్పి బిగువుగా మలచాలనుకున్న దర్శకుని ఆకాంక్షవల్ల కొన్ని సన్నివేశాలు అతిగా తయారయ్యాయి. రబ్బరు ముసుగుతో ముఖాన్ని మార్చుకొని కోర్టులో సాక్షిమివ్వటం లాంటిది మోతాదు మించిన కసరత్తులా కనిపిస్తుంది. కోర్టు సీసులు చాలా తప్పుగా చూపారు. పదివేలు, తడివేలు అన్న రెండు హాస్య పాత్రలను మానభంగ నేరస్థులుగా కోర్టులో హాజరు పరుస్తారు. వారు పాడు చేసింది కళ్యాణి అనే అమ్మాయిని కాదని కళ్యాణి అనే సంగీతరాగాన్ని అని లాయర్ మాలతి వాదించి వారిని నిర్దోషులుగా విడిపించటం చాలా హాస్యాస్పదంగావుంది. న్యాయస్థానం గౌరవాన్ని అగౌరవపరచినట్టుగా వుంది. ఇలా ఇంకా కొన్ని.

ఫైటింగులు, ఫైట్ దన్నులు లేకపోతే తెలుగు సినిమాకు చిన్నపుచ్చినట్టుగా వుంటుందిగదా! అందుకని ఒక నాలుగు ఫైట్లు, మూడు దన్నులు ఇరికించారు.

నరేంద్ర హీరో అయినా ఈ పాత్రకు ఎక్కువ ప్రాధాన్యతలేదు. జైల్లో పగ సాధింపుకు గర్జన చెయ్యటంతోనే సరిపోతుంది ఈ పాత్రకని. కృష్ణ ఈపాత్రలో కరగ్గా కనిపించారు. నన్నపనేని ప్రభాకర్ విలన్‌గా రాణించారు. పోలీస్ అధికారిగా శరత్‌బాబు సరిగ్గా తూగారు. ముఖ్యమైన పాత్ర లాయర్ మాలతి. దీనికి విజయశాంతి నిండుదనం కూర్చింది. ఆడకునస్తోని ఆడగాళ్ళ పాత్రలనేగాక మగదుస్తోని ఆడపాత్రలనుగూడా, అంటే పోలీస్ అధికారిలాంటి పాత్రలనుగూడా సమర్థవంతంగా పోషిస్తున్న శారద ఇందులో జైలర్ పాత్రను నైపుణ్యంతో పోషించింది. మిగతా రాధ, గిరిబాబు, వేలు వగైరాలు వారివారి పాత్రల్లో చక్కగానే కనిపించారు.

ఇరుచూరి బ్రదర్స్ మాటల్లో కటుత్వం తక్కువ. దానికి కారణం పాత వాసనే! పాటలు వినతగ్గవిలేవు. చక్రవర్తి సంగీతం తప్పుగా వుందని మరలా వ్రాయవలసివచ్చింది. పుష్పాల గోపాలకృష్ణ ఛాయాగ్రహణం చాలావరకు చక్కగావుంది. ★

శేషాద్రి

(4 వ పేజి తరువాయి)

స్థానం చేరవలెనని దురాశ, వ్యాపారంలో ఆపేక్ష (కల్తీలో) వీటితో భారతదేశం యొక్క పురోగమనం మందగించింది. ఎందరో మహానుభావులు స్వార్థత్యాగం చేసి నిర్మించిన ఈ పావనభూమి నేడు పాపభూయిష్టమై, ముకిలికాలమై పారుతున్నది.

చరిత్ర తరచిచూస్తే ఎన్నో తప్పుటడుగులు వేశామనికూడ తెలుస్తుంది. వాటిని మరల చేయడం తెలివి తక్కువతనం వాటినుండి గుణపాఠాలు నేర్చుకొని తిర్చిదిద్దుకోవలసివుంటుంది. "గడచిన దినాలను జ్ఞాపకముంచుకోవలి వాటి గొప్పతనాన్ని తెలిపే 'స్థాలకు సురావాడు'' అని చారిత్రకుడు జార్జ్ శాంటాయన చెప్పినది నిజం అంటే ఈ నంతనల చెక్కి, చెరక్కుతిరిగి ఎప్పుడూరి ముందుకు నడవవలెనని ఆసక్తి కల్గినే ఈ నా ఆలోచనలను, అవేదనను వెలిబుచ్చుకున్నాను. సెలవ్! ★

కర్నూలు ప్రి. సబ్ జడ్జికోర్టులో

E. P. No. 81 of 1983

O. S. No. 2 of 1982

ఎల్. వెంకటలక్ష్మమ్మ -అర్జీదారు (D. Hr.)

చల్లా రామిరెడ్డి -రెస్పాండెంట్ (J.Dr.)

పై అర్జీదారు (D.Hr.) తనకు రావలసిన డిక్రీ బాకీతు బాకీ మొత్తమును వసూలుచేయ గోరి రెస్పాండెంట్ (J.Dr) యొక్క క్రింద కనబరచిన స్థిరాస్తులను వేలమువేయకోరినారు. వేలం 10-8-87 తేదీన పై కనిన కోర్టులో పగలు 10-30 గంటలనుండి సా. 5 గం. లోపున వేలం జరుగును. నవాలుదార్లు కోర్టుకు హాజరై వేలములో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: కర్నూలు పాత బస్టాండులో 38/55 మెయిన్‌గేటు లోపలి 5 గ్యారేజీలు 38/55/1 నుండి 38/55/9 వరకుగల షాపులు, అందుపైన రెమూడల వరండా, రూములు, లాడ్జింగ్ సెల్లారు అజంతా లాడ్జి చెక్కబంది: తూ. అల్పాహారం, (ప) కంట్రాక్టరు పాలిమియ్య షాపు, (ఉ) మెయిన్‌రోడ్డు, (ద) సిద్ధిలాడ్జి.

అమీనా విలువ రు. 55,000/-

వేలం వాయిదా తేది 10-8 87

-జె. సి నాగప్ప, డి హో. అడ్వకేటు.

కావలి ప్రి. డి. ము. కోర్టులో

O. P. No, 21 of 87

పసల శ్రీలక్ష్మమ్మ -పిటిషనర్

నిల్ -రెస్పాండెంట్

జనరల్ నోటీసు

ఈ నెంబరున పిటిషనరు కోర్టువారిని సెన్షనర్ కొరకు వారసత్వ సర్టిఫికేట్‌ను కోరియున్నది ఎవరికయినా ఎటువంటి అభ్యంతరాలు వున్నయెడల 27-8-87 తేదిన పై కోర్టులో ఉ. 10-30 గం కు హాజరై తెలుపుకోవలెను.

-పి. నాగసుబ్రహ్మణ్యేశ్వరరావు

పిటిషనరు తరపు అడ్వకేటు,

కావలి డి. ము. కోర్టులో

E. P. No. 137 of 85

O. S. No. 128 of 82

దుగ్గి రామయ్య -డి. హో

అవుల రమణారెడ్డి -జె. డి

అవుల రమణారెడ్డి S/o. పెద్దిరెడ్డి సా కలిగిరి, కావలి తాలూకా.

ఈ నెంబరున దరఖాస్తు షెడ్యూలు దాఖలా స్థిరాస్తి పై యాలం పరతులు నిర్ణయించుటకుగాను నీకు ఆర్. 66 నోటీసు నిమిత్తం 20-8-87 తేదికి వాయిదా వేయబడినది. ఆ దినం నీవు ఉ. 10 గంటలకు పై కోర్టుకో హాజరయి నీకుగల అభ్యంతరాలు తెలుపుకోవలసినది. లేనియెడల నీ వరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని ఇందువలన రూఢిగా తెలుపడమైనది.

-వి. రామకృష్ణరాజా,

డి హో. అడ్వకేటు.

జాతకములు- ముహూర్తములు

సంపూర్ణంగాలతో జాతకములు వ్రాయుట చెప్పుట. దాని ముహూర్తములు, శంకుస్థాపన, గృహప్రవేశ ముహూర్తములు పెట్టబడును.

మత్స్యయంత్రములు

వాస్తు సరిలేనియిండ్లకు వాస్తుదోషం గలయింట్లకు. కట్టి 30 సంవత్సరములైనా అయిన ఇండ్లకు మత్స్యయంత్రములు వేయించుకొనిన దోష నివృత్తి అగును. వివరములకు:

సపతి (శిల్పి- సిద్ధాంతి)

శ్రీ భవాని I.T.I. కాంపౌండులో

రంగనాయకులపేట-నెల్లూరు.

రాజమండ్రి 3వ అ॥డి॥ము॥ వారి కోర్టులో

O. S. 540/86

దాసరి వెంకటరత్నం -వాది

1) M/s. Coromendal Trading Company represented by its Partner
పి. బుచ్చెయ్య

2) Pillothu Butcheyya K. V. Kandrika, Krishna Dt. Vajayawada D.M.C.

దావా పరిహారములకు వాది ప్రతివాదుల పైన చేసిన పై నంబరు దావా ప్రతివాదుల హాజరయి ఆక్షేపణలు తెలియపర్చుకొనుటకు 12-8-87 తేదీనకు వాయిదా ఆ రోజున ఉ. 10-30 గంటలకు పై కోర్టువారి యెదుట హాజరయి మనవిచేసుకోవలెను. లేనియెడల దావా ప్రతివాదుల పరోక్షమున తీర్మానించబడును

-ఎం.వి. సూర్యనారాయణ

వాది తరపు అడ్వకేటు

సూళ్లూరుపేట డి. ము.కోర్టులో

E. P. No. 24 of 86

O. S. No. 150 of 82

శ్రీ వెంకట్రామా ఫైనాన్సు కార్పొరేషన్ సూళ్లూరుపేట, -వాది (డి.హో.)

చిల్లెలి ముద్దుకృష్ణయ్య -ప్రతివాది(జె డి)

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిపై కోర్టు ఆవరణములో డిక్రీ సొమ్ము నిమిత్తం వలన 27-7-87 తేదిన ఉ. 10 గం. మొదలు సా. 5 గం. లోపల బహిరంగముగా యాలము వేయబడును

షెడ్యూలు

నెల్లూరుజిల్లా సూళ్ళూరుపేట మండలం, సూళ్ళూరుపేట సబ్ రిజిస్ట్రారులో చేరిన సామంతమల్లాం గ్రామంలో-

1. పట్టా నెం. 120 సర్వే నం. 209/4. విస్తీర్ణం యు 0-86 లు లేక 0.348 హెక్టార్లు.

డి. హో. విలువ: రు. 860/-

అమీనా విలువ: రు. 4600/-

2. పట్టా నెం 120, సర్వే నం. 209/5. విస్తీర్ణం యు 1-50 లు లేక 0.607 హెక్టార్లు.

డి. హో. విలువ: రు. 1500/-

అమీనా విలువ రు. 5500/-

3. పట్టా నం. 168 సర్వే నం. 209/8. విస్తీర్ణం యు 0-36 లు లేక 0,145 హెక్టార్లు.

డి. హో. విలువ: రు 360/-

అమీనా విలువ: రు. 2050/-

-వి. వేణుగోపాలరెడ్డి.

వాది తరపు అడ్వకేటు.

వరి విత్తనం 9672-96

మేలైన వరి విత్తనములు మావద్ద గలవు

రాజా రమణయ్య & సన్స్

ఎరువుల వ్యాపారం

జ్ఞానహర్షనపేట, నెల్లూరు

ఫోన్ 7016

వెంకటాచలంలో

ఇల్లు అమ్మబడును

వెంకటాచలం గ్రామములో ట్రంక్‌రోడ్డు ప్రక్కన పోలీస్ స్టేషన్ ఆనుకొని వున్న 18 అంకణాల స్థలంలో సుమారు 10 అంకణాల కట్టుబడిగల పెంకుటిల్లు అమ్మబడును వివరములకు:

సయ్యద్ జానీబాషా

అటెండర్, పంచాయతీ సమితి, వెంకటాచలం

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

O. S. No. 817 of 86

రేవిశెట్టి వెంకటసుబ్బయ్య -వాది

బి గాంధి -ప్రతివాది

బి గాంధి రామాలివీధి, నెల్లూరు అను వారికి-

పై నంబరున వాది ప్రైగం రాబట్టుకొనుటకు దావా దాఖలుచేసి వున్నందువల్ల 7-8-87 తేదిన ఉ. 10 గం.కు పై కోర్టుకు హాజరై మీకుగల అభ్యంతరాలను తెలుపుకొనేది. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

-జె. పి యస్. అమర్‌నాథ్,

-కె. మురళీధరరెడ్డి,

వాది తరపు అడ్వొకేటు.

కావలి డి॥ము॥ కోర్టులో

O. S. No. 197/87

యస్. బి. ఐ. కావలి -వాదులు

చెముకూరు రోశమ్మ వగైరా -ప్రతివాదులు

డి4) చెముకూరు పోలయ్య S/O. తిరియదు సా. పత్వపాలెం, కావలి తాలూకా అనువారికి

ఈ నంబరున వాది పిలయిన దావా దాఖలు చేసియున్నందున నీకు నోటీసు నిమిత్తం 12-8-87 తేదికి వాయిదా వేయబడి యున్నది. ఆ దినం పగలు 10-30 గంటలకు పై కోర్టు వారి ఎదుట నీవు హాజరయి అభ్యంతరాలు తెలుపుకోవలెను లేని యెడల నీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

-యమ్. కృష్ణమూర్తి

-యమ్ ఈశ్వర ప్రసాద్

వాదుల తరపు అడ్వకేట్లు

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా

ఆటో జెరాక్స్‌నందు

విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడనప్పటికీ, జనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్

రాధాథియేటరు ఎదురు, నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

రాష్ట్రపతి

(మొదటిపేజి తరువాయి)

...గారు కోటి ఓట్లు వచ్చినా నిష్ప్రయోజనం. ప్రతిపక్ష నాయకులలో కనక సి.పి. గారి అనేక విధ్వంసకాతీతమని పరిగణం చదివిచేసింది. అశ్వత్థామ హతః కుంజరః శ్రీమతి ఇందిరాగాంధీ చేస్తే అనిపించిందని, మహర్షివని, బ్రహ్మర్షివని కనకరాజు రాటుకొంటూ, 'విశ్వామిత్ర' ద్వారా భారత రాజకీయాలలో విశ్వామిత్ర సృష్టిచేయాలనుకొంటున్న రామారావుగారు చేస్తే చెల్లుతుందా?

రాష్ట్రపతి పదవి ఎన్నడూ వివాదాస్పదమవుతూనే వున్నదనుకొంటే:

రిజిస్టర్డ్ నం. **కళా భారతి** ఫోన్ : 5408

15/589, ఆర్. ఆర్. వీధి, నెల్లూరు.

సగర్వంగా సమర్పించు 34-వ కానుక

19.7.87 తేది సా॥ 5 గం.కు నెల్లూరు టౌనుహాలులో

"సర్వతోముఖ విభూషిత, శతావధాని"

శ్రీ మాడుగుల నాగఫణిశర్మ (కడప) వారిచే

చతుర్గుణిత సంస్కృతాంధ్ర అష్టావధానం

(ఆ ప్రక్రియలో 32 మంది ప్రముఖ కవులు పృచ్ఛకులుగా పాల్గొందురు)

9.8.87 తేది సాయంత్రం 6-30 గంటలకు టౌనుహాలులో

"శృతిలయలు" సినీఫేం

బాలనటరాజ్, నంది షణ్ముఖ శ్రీనివాస్ చే

★ **నాట్య ప్రదర్శన** ★

సంవత్సరం చందా రు. 116.00 లు (ముగ్గురికి ప్రవేశం)

సభ్యులు కానివారికి ఈ కార్యక్రమమునకు ప్రవేశ విరాళం రు. 20/- మరియు రు. 10/- (ప్రవేశం ఒక్కరికే) కొద్దిగానే సభ్యత్వసీట్లున్నవి

ఇతర వివరములకు వాసు బుక్ డిపో., ఎన్. కృష్ణగోపాల్ (కవి) గారిని లేక ఫోన్: 5408 లో సంప్రదించవచ్చును.

రూ. 450/- లకే గ్యాస్ స్టౌ

(అన్ని వసతులతోసహా)



అతితక్కువ ధరలతో ప్రత్యేకమైన సర్వీస్ సదుపాయంతో

1 సం॥ గ్యారంటీతోసహా

450/- లకే గ్యాస్ స్టౌ

ఇంకా మరెన్నోరకాల గ్యాస్ స్టౌలకై విచ్చేయండి!

అన్నిరకాల స్టౌలు ప్రత్యేక శ్రద్ధతో రిపేరు చేయబడును

REDDY & REDDY

నెల్లూరు ఫోన్ : 3666

ప్రభుత్వ ఉత్తర్వు: క్రొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొనునపుడు వినియోగదారులు గ్యాస్ స్టౌను విధిగా గ్యాస్ డీలరు వద్దనే కొన నవసరంలేదు. వారి ఇష్టంవచ్చిన చోట వారికి నచ్చిన స్టౌను ఐ.ఎస్.ఐ. మార్కు వుండేదాన్ని ఖరీదు చేసుకోవచ్చును.

అన్నట్లు. ఇటీవల జైల్‌సింగ్ ప్రధాని రాజీవ్‌ల మధ్య బహిరంగంగా వివాదం తలెత్తినా ఎన్నడూ రచ్చకెక్కలేదు. అన్నట్టు జైల్‌సింగ్‌నే నిందించ లేము. రాష్ట్రపతి-ప్రధాని మధ్య సరియైన అభిప్రాయభేదాలను ప్రతిపక్షాల ప్రధాని రాజీవ్‌గాంధీని అప్రతిష్టపాల్జేయడానికి పూర్తిగా వినియోగించుకున్నాయి. ఈ వివాదం చేపట్టి, ఈ దురదృష్టకర దుష్పరిణామాలతో జరుగుతున్న ఎన్నిక ఇది. దాని ఫలితంగా ఈ ఎన్నికలో ప్రతిపక్షాలు ... చేయకపోవడం గమనార్హమైన విషయం.

రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యే వ్యక్తి ఏవిధంగా వుండాలి? రాష్ట్రపతి-ప్రధాని మధ్య సంబంధాలు ఎట్లావుండాలి? ఇటీవల తీవ్రమైన చర్చనీయాంశమైన అంశం ఇదే; రాష్ట్రపతి ఎన్నిక ప్రచారంలో ప్రతిపక్షాల ఏకైక నినాదంకూడా ఇదే. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ కృష్ణయ్యర్ తాను రాజ్యాంగాన్ని కాపాడుతానన్నారు; అందుకోసం తనకు ఓటివ్వమన్నారు. ప్రతిపక్షాల అభ్యర్థిగా, అందులోనూ ప్రధానంగా కమ్యూనిస్టుల ప్రతిపాదిత అభ్యర్థిగా కాకుండా స్వతంత్రుడుగా పోటీచేస్తూ, రాజ్యాంగాన్ని కాపాడుతాననివుంటే అర్థముండేదికాని, పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తూ అమాట అనడం సమర్థనీయం కాదు. కోర్టులో న్యాయమూర్తిగా రాజ్యాంగానికి భాష్యం చెప్పడం వేరు; అటువంటి తీర్పులకు ప్రజలకు, పరిణామాలకు సంబంధం వుండవలసిన అవసరంలేదు. కాని రాష్ట్రపతికి రాజ్యాంగసూత్రాలను ... అమలు జరపడమేకాదు, అవి ప్రసాదించే హక్కులను అనుభవించాలనుకోవడమే కాదు. రాజ్యాంగాధినేతగా తన బాధ్యతలనేగాకుండా ప్రజల మనోభావాలను, దేశ పరిస్థితులను ప్రజల సమస్యలను: ప్రభుత్వ సాధకబాధకాలను కూడా మనస్సులో నిలిపిన అవసరం వుంటుంది.

రాజ్యాంగానికి భాష్యంచెప్పే న్యాయమూర్తుల పాత్రనే రాష్ట్రపతులు కూడా అక్షరాలా వహిస్తే ఏ ప్రభుత్వం సాగుతుంది? దేశంస్థితి ఏమవుతుంది? రాష్ట్రపతి రాజ్యాంగాన్ని కాపాడాలి అని వాదించేవారు ఈ వాస్తవ విషయాలను గురించి కూడా ఆలోచించాలి. శ్రీ కృష్ణయ్యర్ వంటి ప్రాను చేతలబట్టు ఉన్న వ్యక్తే రాష్ట్రపతి అవుతాడనుకుందాము; అయన్ను రాష్ట్రపతిని చేసిన పార్టీయే కేంద్రంలో వున్నదనుకుందాము; అప్పుడు ప్రభుత్వాన్ని కాదని రాష్ట్రపతి వ్యవహరిస్తారా? తన ప్రభుత్వ ఉనికికే భంగకరంగా నడుచుకుంటారా? అట్లా చేసిన రాష్ట్రపతిని ఆ ప్రభుత్వం రాజ్యాంగానికి కట్టుబడియుండిగా గౌరవిస్తుందా? పూజిస్తుందా? ఇవన్నీ విస్తారంగా పుట్టుకువస్తున్న ప్రశ్నలు కాదు. ఆదర్శానికి ఆచరణకు, పుస్తకానికి వాస్తవానికి మధ్య ఎంతో అఘాతం వుంటుంది. రాజకీయాలలో, అందునా పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో, ముఖ్యంగా అవకాశవాద-రాజకీయ ప్రాబల్యం తక్కువగాగల మన దేశంలో, సహజంగా కొన్ని ఆవేశాలు కూడా వున్నాయి. రాజకీయ నీతులు వల్లించేటప్పుడు ఇటువంటి గతిని కూడా లెక్కలోకి తీసుకోవాలి. ప్రజాహిత జీవనంలోగాని, ప్రభుత్వ వ్యవస్థలోగాని ప్రమాణాల దిగజారటాన్ని, దిగజారడాన్ని ఎవ్వరూ సమర్థించరు; సమర్థించకూడదు.

రాష్ట్రపతి ప్రభుత్వానికి 'రబ్బరు స్టాంపు' కాకూడదు; ప్రభుత్వ ఇబ్బందులను గ్రహించగలిగేవాడుగా, దేశ హితాన్ని కోరేవాడుగా, ప్రభుత్వానికి సత్సలహాదారుగా వుండగలిగితే, పుర్ణ నిదానించుకోగలిగితే ఉత్తమంగా వుంటుంది. రాజ్యాంగ చట్టం ఏమి నిర్దేశించినా, అది ఎవరికి ఎటువంటి అధికారాలిచ్చినా, ఎవరి పరిధులను వారికి నిర్ణయించినా రాష్ట్రపతి-ప్రధాని సంయమనంతో, స్నేహ గౌరవాలతో, పరస్పర అవగాహనతో, సమన్వయ దృక్పథంతో పనిచేయగలిగితే దేశానికి శ్రేయస్కరంగా వుంటుంది.

భారత ఎనిమిదవ రాష్ట్రపతిగా అఖండ విజయాన్ని పొందిన శ్రీ ఆర్. వెంకటరామన్‌ను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాము భవిష్యత్తులో రాష్ట్రపతి- ప్రధాని మధ్య ఘర్షణలు రాకూడదని ఆకాంక్షిస్తున్నాము. ★

ఓట్లలో తేడాలేదు!

రాష్ట్రపతి ఎన్నికలో వెంకటరామన్ పెద్ద మెజారిటీతో గెలవడమే కాదు. 1982లో జైల్‌సింగ్‌తో పోలిస్తే చాలా ఎక్కువైన మెజారిటీ సంపాదించారు. 1982లో జైల్ సింగ్‌కు పోలైన ఓట్ల విలువ 7,54,113; వెంకటరామన్‌కు 7,40,148 ఓట్లువచ్చాయి. అప్పటి ప్రతిపక్ష అభ్యర్థి హెచ్. ఆర్. ఖన్నాకు 2,86,885 ఓట్లు వస్తే, ఇప్పటి కృష్ణయ్యర్‌కు 2 లక్షల 81 వేల 550 ఓట్లే వచ్చాయి. ఆనాటి మెజారిటీ 4,71,428; ఈనాడు 4,58,598

జైల్‌సింగ్‌కు 528 పార్లమెంట్ సభ్యులు ఓటువేస్తే, వెంకటరామన్‌కు 606 మంది ఓటువేశారు. జైల్‌సింగ్ రెండుమినహా అన్నిరాష్ట్రాలలో అధిక్యత సంపాదిస్తే, ఇప్పుడు మాత్రం 8 రాష్ట్రాలు ప్రతికూలించాయి.

మరీ విశేషమేమంటే 150 మంది కాంగ్రెస్ ఎం.పి.లు తమను రహస్యంగా బలపరుస్తారని ఊహించిన ప్రతిపక్షాలు, తమనుంచే ఆరుగురు పార్లమెంట్ సభ్యులు తప్పుడు వోటు వేసినందుకు వెలవెలపోయారు. పాతం కాంగ్రెస్ బలంకంటే వెంకట్రామన్‌కు 36 వేలు ఎక్కువగావస్తే, కృష్ణయ్యర్‌కు రావాల్సినవాటికంటే 93వేలు తగ్గాయి!

జనవాణి

(3 వ పేజీ తరువాయి)

పెద్ద నష్టాలనుంచి ఇక్కడ ఏజంటు వున్నాడట వెంగళరావునగర్ మహాత్మ గాంధీ నగర్, ఎన్. సి. సి. కాలనీ వగైరాల లోని 4 వేల కుటుంబాలవారు దెబ్బతిని ఏజంటు లేక, బాగా ఇబ్బంది పడుతున్నారు. పోస్టాఫీసులో గుట్టలు గుట్టలుగా బాబులు పేరుకొనిపోతున్నాయి. పోస్టల్ సూపరింటెండెంట్ ఈ అసౌకర్యం గమనించి తక్షణం కొత్త ఏజెంటును నియమించాలని కోరుతున్నాము.

నెల్లూరు మూరం ప్రసాద్

COLLEGE of SCIENCES

(Nehru Mansions, Near V. R. College, NELLORE - 524 003.)

Offers :

coaching for Ist year and 2nd year **Intermediate Classes.**

Efficient Coaching leading to preparation for **EAMCET.**

Coaching Classes for Degree **Chemistry and Zoology** will commence from 25-7-87.

We bestow attention on the individuals for **Improvement Excellence and Perfection.**

Useful and good Coaching in English (Grammar and Texts) for the **Board Examination and future Professional Life.**

Contact Immediately,
K. M. REDDY, M. Sc. Chem.
Director.

Edited, Printed & Published by N. Dolendra Prasad at the Zamin Ryot Press, Nellore-524001